
యాడ్స్
తక్కువ ధరకే
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు విస్తరించిన
'రాయల్ జర్నలిజం' దిన పత్రిక నందు
శుభాకాంక్షలు, వ్యాపార ప్రకటనలు, క్లాసిఫైడ్స్,
లీగల్ ప్రకటనలు వంటి ఏ ఇతర ప్రకటనలైనా
అతి తక్కువ ధరలకే ప్రచురించ బడును
( ప్రకటన ఇచ్చిన వారికి ఆ రోజు దిన పత్రిక లు రెండు ఉచితముగా అందించబడును )
పూర్తి వివరములకు: 6281086394 ను
సంప్రదించగలరు ఎడిటర్: చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 203 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 20 ఆగష్టు 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 203 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 20 TUESDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00

# ఏపీలో కరవు అనే మాట వినిపించకూడదు



నెల్లూరు: రాష్ట్రంలో కరవు అనే మాట వినిపించకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశానికే అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో.. ఇప్పుడు వ్యవసాయానికి గడ్డు పరిస్థితి వచ్చిందన్నారు.నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లిన ఆయన.. సోమశిల ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉన్మాద, రాక్షస పాలన నుంచి బయటకు వచ్చామన్న ఆయన.. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని అందరూ హాయిగా ఉన్నారని చెప్పారు."ప్రజాస్వామ్యంలో బాధ్యత గుర్తెరిగి పని చేయాల్సిందే. రైతులకు నీళ్లు సకాలంలో ఇస్తే బంగారం పడిస్తారు. మొత్తం రిజర్వాయర్లలో 983 టీఎంసీలు నిల్వ చేసుకోవచ్చు. ఇప్పటి వరకు 692 టీఎంసీలు నిల్వ చేసుకున్నాం. 20 ఏళ్ల తర్వాత ఏపీలో ఆగస్టులోనే రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి. వరుణ దేవుడు కూడా మనల్ని ఆశీర్వదిస్తున్నారు. 70శాతం ప్రాజెక్టుల్లో నీళ్లు వచ్చాయి. నీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత " అని చంద్రబాబు అన్నారు."డబ్బులివ్వకపోతే కాంట్రాక్టర్ పని చేస్తారా? గేటు పెట్టలేని ప్రభుత్వం ఐదేళ్లు పాలించింది. ప్రాధాన్యతలు తెలిసిన ప్రభుత్వమిది. కష్టాలున్నా.. ఖాళీ ఖజానా ఉన్నా.. ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత మాది. పాత రోజులు మరిచిపోవాలని అందరికీ చెబుతున్నా. బాధ్యతగా పని చేయాలి. సకాలంలో పనులు పూర్తి చేయాలి. గత ప్రభుత్వంలో సర్వే రాళ్లపై బొమ్మలకు రూ.700 కోట్లు ఖర్చుపెట్టారు. పేపర్లకు ప్రకటనల కోసం రూ.403 కోట్లు ఖర్చుపెట్టారు. ఈ డబ్బుల్లో రూ.200 కోట్లు ఖర్చు పెట్టినా కొన్ని ప్రాజెక్టులు పూర్తయ్యేవి. రుషికొండ కొట్టేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టించుకున్నారు." అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

**అనాథాశ్రమంలో విద్యార్థుల మృతి.. రూ.10లక్షల పరిహారం**

అనాథాశ్రమంలో కలుషితాహారం తిని నలుగురు విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించారు. బాధిత విద్యార్థుల కుటుంబసభ్యులు లేదా సంరక్షకులకు రూ.10లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఆదేశించారు.రెండు రోజుల క్రితం అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్టణంలోని అనాథాశ్రమంలో సమోసా తిని రెండ్రోజుల క్రితం 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. వీరిలో సోమవారం నలుగురు మృతి చెందారు. మృతి చెందిన విద్యార్థులను జాషువా, భవాని, శ్రద్ధ, నిత్యగా గుర్తించారు. మిగతా 23 మందికి నర్సీపట్నం, అనకాపల్లి, విశాఖ కేజీహెచ్ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు.

## అనకాపల్లి ఘటన.. అనుమతి లేని హాస్టల్స్‌పై కఠిన చర్యలు



విశాఖపట్నం: అనకాపల్లి జిల్లా కోటవురట్ల హాస్టల్‌లో ముగ్గురు మృతి చెందిన ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా దీనిని కొనసాగిస్తున్నట్లు చెప్పారు.హాస్టల్‌పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కేవలం కోటవురట్ల హాస్టల్ మాత్రమే కాకుండా రాష్ట్రంలో అనుమతి లేకుండా నడుస్తున్న అన్ని హాస్టల్స్‌పైనా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సాధారణ ంగా ప్రభుత్వ అనుమతి ఉన్న హాస్టల్స్‌లో బయటి ఆహార పదార్థాలను అనుమతించబోరని, కానీ.. కోటవురట్ల హాస్టల్‌లో బయటి నుంచి ఎవరో తెచ్చిన ఆహారం తినడం వల్లే చిన్నారులు అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. కైలాస పట్టణంలోని హాస్టల్‌లో సమోసాలు తిని 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. వీరిలో సోమవారం ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మిగతావారిని నర్సీపట్నం, అనకాపల్లి ఏరియా ఆస్పత్రులతోపాటు, విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నారు.

## ఏపీలో ఫాక్స్‌కాన్ మెగాసిటీ.. సంస్థతో ప్రభుత్వం ఒప్పందం




అమరావతి: ఏపీలో భారీగా పెట్టుబడులకు ఫాక్స్‌కాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ప్రభుత్వం, సంస్థ ప్రతినిధులు మధ్య సూత్రప్రాయ ఒప్పందం జరిగింది.ఉండవల్లిలోని నివాసానికి వచ్చిన ఫాక్స్‌కాన్ బృందానికి లోకేశ్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. త్వరలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈవీ, ఎలక్ట్రానిక్ పాలసీలు తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమలకు రాయితీలు కల్పించే విధానం కూడా రూపొందిస్తున్నామని చెప్పారు. ఏపీలో ఫాక్స్‌కాన్ మెగా మ్యానుఫ్యాక్చరింగ్ సిటీ నిర్మాణం చేయాలని కంపెనీ ప్రతినిధులను లోకేశ్ కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, డిజిటల్ హెల్త్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపోనెంట్స్ తయారీకి సంబంధించిన ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది.సీఎం చంద్రబాబు చొరవతో 2014 నుండి 2019 వరకు ఏపీకి వచ్చిన అనేక కంపెనీల్లో ఫాక్స్‌కాన్ కూడా ఒకటని లోకేశ్ గుర్తు చేశారు. ఈ సంస్థ నిర్మించే మెగా సిటీ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ప్రజాప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ లక్ష్య సాధనలో ఫాక్స్‌కాన్ ప్రధాన భూమిక పోషించాలని మంత్రి ఆకాంక్షించారు. అనుమతుల నుండి ఉత్పత్తి వరకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## కలుషితాహారం తిని.. అనాథాశ్రమంలో ముగ్గురు విద్యార్థుల మృతి

అనకాపల్లి: కలుషితాహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో ముగ్గురు మృతి చెందారు. రెండు రోజుల క్రితం అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్టణంలోని అనాథాశ్రమంలో సమోసా తిని 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.వీరిలో సోమవారం ముగ్గురు మృతి చెందారు. మృతి చెందిన విద్యార్థులను జాషువా, భవాని, శ్రద్ధగా గుర్తించారు. మిగతా 24 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఏడుగురు, అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో 17 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై డీఈవో అప్పారావు విచారణ చేపట్టారు.

**సీఎం చంద్రబాబు, లోకేశ్ దిగ్భ్రాంతి :** ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అస్వస్థతకు గురైన ఇతర విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఘటనకు గల కారణాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఈ ఘటన తనను కలచి వేసిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అనకాపల్లి, అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్లతో మాట్లాడినట్లు వెల్లడించారు. అనకాపల్లి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 17 మంది విద్యార్థులకు సరైన వైద్యం అందిచాలని అధికారులను ఆదేశించానన్నారు.



## ఓ అడుగు ముందుకేసిన పవన్ కల్యాణ్..!




అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది.ఈ క్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల మంత్రిత్వ శాఖలను పర్యవేక్షిస్తోన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓ అడుగు ముందుకేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో కూడా గ్రామసభలను నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో మొత్తం 13,326 పంచాయతీలు ఉండగా.. వాటన్నింట్లోనూ ఒకేరోజు ఒకేసారి గ్రామసభలను నిర్వహించేలా పవన్ కల్యాణ్ చర్యలను తీసుకున్నారు. ఈ నెల 23వ తేదీన వాటిని ఏర్పాటు చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. దీనికి సంబంధించిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభలను నిర్వహించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. దీనికి అవసరమైన విధి విధానాలపై ఆయన ఆయా మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని సూచించారు.

## భూ రికార్డులు తారుమారు.. ఎక్కడ చూసినా ఇవే ఫిర్యాదులు



అమరావతి: గత ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసిందని మంత్రి అచ్చెన్నాయడు ధ్వజమెత్తారు. భూరికార్డులను తారుమారు చేశారని మండి పడ్డారు. ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఫిర్యాదులు వస్తున్నాయని, త్వరలోనే గ్రామాలకు రెవెన్యూ అధికారులను పంపి వాటిని గ్రామసభల్లో పెడతామని చెప్పారు.తెదేపా కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన వినతులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రవాణా శాఖలో దోపిడీ కోసం 5 జోన్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. వాటిపై విచారణ చేపడతా మన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండబోవని స్పష్టం చేశారు.

## అడ్డంకులు తొలిగాయి.. త్వరలోనే విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు



దిల్లీ: విశాఖపట్నం కేంద్రంగా త్వరలోనే రైల్వేజోన్ ఏర్పాటు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దీని కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు.భూ కేటాయింపు, ఇతర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారముందన్నారు. అతిత్వరలోనే జోన్ కేంద్ర కార్యాలయ నిర్మాణానికి అవసరమైన సన్నాహాలకు సిద్ధమవుతామన్నారు. గత ప్రభుత్వ హయాంలో భూ విషయంలో అభ్యంతరాలు తలెత్తిన నేపథ్యంలో.. ఈ విషయంపై కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు.

## చెట్టుకు రాఖీ కట్టిన సీఎం నీతీశ్.. ఎందుకంటే?

పట్నా: అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతికగా నిలిచే రాఖీ పౌర్ణమి వేళ బిహార్ సీఎం నీతీశ్ కుమార్ ఓ చెట్టుకు రాఖీ కట్టారు.పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌధరి, విజయ్ కుమార్ శర్మతో కలిసి రాజధాని వాటికలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.బిహార్‌లో పచ్చదనం, పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2012 నుంచి రక్షా బంధన్‌ను బిహార్ వృక్ష సురక్షా దివస్‌గా పాటిస్తోందని సీఎంవో ఒక ప్రకటనలో తెలిపింది. "మొక్కలు నాటడంతో పాటు వాటిని కాపాడి పర్యావరణాన్ని సంరక్షిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం జల్ జీవన్ హరియాలి మిషన్ కింద మొక్కలు నాటడంపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తోంది" అని సీఎంవో పేర్కొంది.

**చెట్లకు రాఖీ కట్టే సంప్రదాయం గురించి..**

సోదరభావాన్ని ప్రతిబింబించే రాఖీ పండగ రోజున మన అన్నదమ్ములకు, ఇతర కుటుంబ సభ్యులకే కాదు.. పచ్చని ప్రకృతికీ రక్ష కట్టే సంప్రదాయం ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో ఉంది. మన ఆరోగ్యాన్ని సంరక్షించే ఈ పచ్చని తల్లిని సురక్షితంగా ఉంచుకోవడం మన కనీస ధర్మం. ఈ ఆలోచనతోనే అక్కడి ప్రజలు రాఖీ పౌర్ణమి రోజున దగ్గర్లోని అడవి వద్ద పెద్ద ఎత్తున గుమిగూడి.. చెట్లు, మహావృక్షాల కొమ్మలు, కాండాలకు రక్ష కడుతుంటారు. దీన్ని 'జంగిల్ రక్షా బంధన్'గా పిలుస్తారు. ఈ ఆచారం 2004 నుంచే ప్రారంభమైందని, పర్యావరణ పరిరక్షణను తాము పాటించడంతో పాటు దీని ప్రాముఖ్యాన్ని ఇతర రాష్ట్రాలు, దేశాలకూ చాటిచెప్పాలన్న ముఖ్యోద్దేశంతోనే ఈ పండగను ఏటా జరుపుకొంటున్నట్లు అక్కడి ప్రజలు చెబుతారు.



## 40 ఏళ్లలో ఎన్నడూ తప్పు చేయలేదు - కర్ణాటక సీఎం

బెంగళూరు: మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. తనను విచారించేందుకు గవర్నర్ ఉత్తర్వులు ఇవ్వడంపై హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.తాజా పరిణామాలపై సీఎం మాట్లాడుతూ.. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదన్నారు. గవర్నర్ నిర్ణయం తననేమీ ఆశ్చర్యపరచలేదన్న ఆయన.. రాజకీయంగా సవాళ్లు ఎదురైనప్పుడు తనలో మరింత జోష్ పెరుగుతుందన్నారు."నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. ఇప్పటివరకు ఎలాంటి తప్పు చేయలేదు. భవిష్యత్తులోనూ చేయను. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు భాజపా, జేడీఎస్‌లు కుట్ర పన్నాయి" అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఆగస్టు 17, 1984లో తొలిసారి మంత్రి పదవి చేపట్టిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన.. తన రాజకీయ జీవితంలో ఒక్క మరక కూడా లేదన్నారు. తనపై విచారణ చేయాలంటూ గవర్నర్ ఇచ్చిన ఆదేశాలు రాజకీయంగా ప్రేరేపితమైనవన్నారు. వాటిని రాజకీయంగా, న్యాయపరంగా ఎదుర్కొంటానన్నారు. "న్యాయపోరాటం చేస్తాం. రాజకీయంగానూ పోరాడతాం. రాజకీయంగా సవాళ్లు ఎదురైనప్పుడు మరింత ఉత్సాహంగా పనిచేస్తా. ఇటువంటివి నిరంతరం ఎదుర్కొంటూనే ఉన్నా" అని కర్ణాటక సీఎం పేర్కొన్నారు. తనను రాజకీయంగా నాశనం చేస్తే కాంగ్రెస్ మొత్తం నాశనమవుతుందనే భ్రమలో విపక్షాలు ఉన్నాయని భాజపాను ఉద్దేశించి అన్నారు. మరోవైపు మహారాష్ట్ర, ఝార?ండ్, దిల్లీల మాదిరిగా కర్ణాటకలోనూ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. 'ముడా' వ్యవహారం లో విచారణ కోసం రాజీనామా చేయాల్సిన అవసరం లేదన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## నిజమైన విజేతవు నీవే బంగారం!

క్రీడలే జీవితంగా భావించే వారు తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా ఒలింపి క్స్‌లో పతకం సాధించాలని కోరుకొంటారు. పతకం కోసం అహరహం శ్రమిస్తూ సంవ త్సరాల తరబడి సాధన చేస్తూ ఉంటారు.అయితే... గెలుపు, ఓటమితో సంబంధం లేని ఓ సాంకేతిక కారణంతో స్వర్ణపతకం చేజారితే... కనీసం రజత పతకమైనా దక్కకుంటే అంతకుమించిన విషాదం మరొకటి ఉండదు. ప్రస్తుత ప్యారిస్ ఒలింపిక్స్ మహిళల కుస్తీ 50 కిలోల విభాగంలో భారత మల్లయోధురాలు వినేశ్ పోగట్‌కు అదే పరిస్థితి ఎదు రయ్యింది. వంద గ్రాముల అదనపు బరువు కొండంత దురదృష్టాన్ని, గుండెబరువును మిగిల్చింది.ఒలింపిక్స్‌లో పతకం మినహా ప్రపంచ కుస్తీలోని అన్ని రకాల పోటీలలో పతకాలు సాధించిన ఘనత వినేశ్‌కు ఉంది. 49 కిలోలు, 50 కిలోలు, 53 కిలోల విభాగాలలో పాల్గొంటూ చెప్పుకోదగ్గ విజయాలు, ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉంది. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్, ప్రపంచ పోటీలలో సైతం స్వర్ణ, కాంస్య పతకాలు సాధించిన వినేశ్‌కు ఒలింపిక్స్ పతకం మాత్రం గత పుష్కరకాలంగా అందని ద్రాక్షలా ఉంటూ వచ్చింది.2016 రియో ఒలింపిక్స్‌లో పాల్గొంటూ గాయంతో వైదొలిగిన వినేశ్ 2020 టోక్యో ఒలింపి క్స్‌లో మాత్రం స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోయింది. ఇక 2024 ప్యారిస్ ఒలింపిక్స్ ప్రారంభానికి కొద్దిమాసాల ముందు వినేశ్ న్యాయం కోసంముందుగా రోడ్లు, ఆ తరువాత న్యాయస్థానాల మెట్లు ఎక్కి పోరాడాల్సి వచ్చింది.అంతర్జాతీయ కుస్తీ పోటీలలో పాల్గొంటూ, దేశానికి పతకాలతో ఖ్యాతి తెస్తున్న ఏడుగురు మహిళా వస్తాదులపై బీజేపీ మాజీ ఎంపీ, జాతీయ కుస్తీ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్, ఆయన పరివారం లైంగిక వేధింపులకు పాల్పడటానికి నిరసనగా భజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ లాంటి దిగ్గజ వస్తాదులతో కలసి వినేశ్ గొప్ప పోరాటమే చేసింది. చివరకు ఢిల్లీ పోలీసుల కాఠిన్యాన్ని రుచి చూడాల్సి వచ్చింది. న్యాయస్థానాల జోక్యంతో బ్రిజ్ భూషణ్ అధ్యక్షపదవిని వీడక తప్పలేదు.మొక్కవోని దీక్షతో, మోకాలి శస్త్ర చికిత్సను సైతం భరించి, పోరాడి ప్యారిస్ ఒలింపిక్స్ 50 కిలోల విభాగంలో పాల్గొనటానికి అర్హత సంపాదించింది. 53 కిలోల విభాగంలో తనకు అవకాశం లేకపోడంతో యాభై కిలోల విభాగంలో పాల్గొనటం కోసం బరువు తగ్గించుకొని మరీ ప్యారిస్‌లో అడుగుపెట్టింది. మహిళా కుస్తీ 50 కిలోల విభాగం పోటీల తొలిరోజున 50 కిలోల బరువుతోనే జపాన్, ఉక్రెయిన్, క్యూబా బాక్సర్లను చిత్తు చేయడం ద్వారా ఫైనల్లో అడుగు పెట్టింది. వినేశ్ ఫైనల్స్ చేరడంతో బంగారు పతకం ఖాయమనే శతకోటి భారత క్రీడాభిమానులు ఆశ పడ్డారు. కానీ జరిగింది వేరు.అంతర్జాతీయ కుస్తీ సమాఖ్య నిబంధనల ప్రకారం పోటీలు జరిగే ప్రతి రోజూ వివిధ విభాగాలలో పోటీకి దిగే వస్తాదుల బరువును చూసిన తరువాతే పోటీకి అనుమతిస్తారు. అయితే...పోటీల తొలిరోజున 50 కిలోల బరువున్న వినేశ్... స్వర్ణపతకం కోసం పోటీపడే రోజున మాత్రం 100 గ్రాముల బరువు అదనంగా ఉండడంతో అనర్హత వేటు వేశారు. బరువును నియంత్రించుకోడం కోసం ఫైనల్‌కు ముందురోజు రాత్రి వినేశ్, ఆమె శిక్షకులు చేయని ప్రయత్నం అంటూ ఏమీలేదు. తెల్లవార్లూ నడకతో, సైక్లింగ్ చేస్తూ, విపరీతమైన వేడితో ఉండే ఆవిరి గదిలో వినేశ్ గడిపింది.చివరకు బరువు తగ్గించుకోవటం కోసం శిరోజాలను సైతం కత్తిరించుకొన్నా ప్రయోజనం లేకపోయింది. వంద గ్రాముల అదనపు బరువు కారణంగా బంగారు పతకం కోసం పోటీ పడే అవకాశాన్ని కోల్పోడంతో పాటు... కనీసం రజత పత కానికి సైతం నోచుకోలేకపోయింది. అదనపు బరువు నిబంధన కారణంగా వినేశ్‌కు బంగారు పతకం పోరులో పాల్గొనే అవకాశాన్ని నిరాకరించడం గుండె కోతను మిగిల్చింది. వినేశ్‌తో పాటు కోట్లాది క్రీడాభి మానులు, యావత్ భారతజాతి తల్లడిల్లిపోయింది.అదనంగా ఉన్న 100 గ్రాముల బరువే తనకు ఒలింపిక్స్ పతకం సాధించే అవకాశం లేకుండా చేయటాన్ని జీర్ణించుకోలేని వినేశ్ అర్ధంతరంగా రిటైర్మెంట్ ప్రకటించింది. వినేశ్‌కు న్యాయం చేయాలంటూ అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘానికి భారత కుస్తీ సమాఖ్య అప్పీలు చేసింది. ఫైనల్ బరిలో దిగకుండానే సర్వం కోల్పోయిన వినేశ్‌కు కనీసం రజత పతకమైనా ఇవ్వాలంటూ మొరపెట్టుకొన్నారు. రజత పతకాలు ఇద్దరికీ ఇచ్చినా ఇబ్బంది రాదని అంటున్నారు.వినేశ్‌కు ప్రధాని, కేంద్ర క్రీడామంత్రిబీ భారత ఒలింపిక్స్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో పాటు పలు వురు క్రీడాదిగ్గజాలు, సింధు లాంటి ఒలింపియన్లు అండగా నిలిచారు.ప్రతిభకు, బరువుకు సంబంధం ఏంటని పలు వురు నిపుణులు, ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు.100 గ్రాముల అదనపు బరువుతో ప్రత్యర్థికి జరిగే నష్టమేంటని నిలదీస్తున్నారు. హార్మోనుల అసమతౌల్యత వల్ల మహిళల బరువు తరచూ మారిపోతూ ఉంటుందని, ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని మినహా యింపు ఇవ్వాలంటూ సూచిస్తున్నారు.భారత ఒలింపిక్స్ సంఘం మొరను అంతర్జా తీయ ఒలింపిక్స్ సంఘం ఆలకించినా... ఆలకించ కున్నా, కనీసం రజత పతకం ఇచ్చినా, ఇవ్వకున్నా... నిజమైన విజేతగా కోట్లాది మంది క్రీడాభిమానుల గుండెల్లో వినేశ్ పోగట్ నిలిచిపోతుంది.

# ప్రజా ఫిర్యాదులపై అలసత్వం తగదు : జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




రాయల్ జర్నలిజం ( ఒంగోలు ) ఆగస్టు 19 : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమ మునకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ/ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేదింపులు, జాబ్ మోసాలు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంకు అందిన ఫిర్యాదుల్లో కొన్ని**

జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన వద్ద కనిగిరి మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రూ.8,50,000/- డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు కనిగిరి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. అదనపు కట్నం కోసం తన భర్త ,అతని కుటుంబ సభ్యులు కలిసి తనను పలు విధాలుగా వేధిస్తున్నారని కంభం మండలం కు చెందిన ఒక మహిళ పిర్యాదు చేసింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు దిశ సీఐ షేక్ ఖాజావలి, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడమకల్లు సమీపంలోని ఫ్యాక్టరీలో భారీ చోరీ

## 40 లక్షల విలువ గల వస్తువులు చోరీ



రాయల్ జర్నలిజం ( కొమరోలు ) ఆగస్టు 19 : ఎడమకల్లు గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ నారాయణ ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీలో భారీ చోరీ జరిగింది. ఫ్యాక్టరీలోని మేకులు బైండింగ్ వైర్లు తయారు చేసే 17 భారీ మోటర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అంతేకాకుండా ఫ్యాక్టరీలోని 500 కేజీల మేకులను ఫ్యాక్టరీ కి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ ని పగలగొట్టి అందులో ఉన్న రాగి వైరుని చోరీ చేశారు. ఫ్యాక్టరీ నష్టాల బాటలో ఉండడంతో గత 15 రోజులుగా ఫ్యాక్టరీని మూసివేసి ఉన్నట్లుగా ఫ్యాక్టరీ యజమాని వేంకట రమణ తెలిపారు. సుమారు 40 లక్షల రూపాయలు విలువ చేసే వస్తువులను దొంగలు చోరీ చేసినట్లుగా ఫ్యాక్టరీ యజమాని వెల్లడించారు. సమాచారమందుకొన్న గిద్దలూరు సి ఐ రామకోటయ్య,స్థానిక ఎస్సై మధుసూధన్ రావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన జరిపారు.వారు మాట్లాడుతూ తుమ్మల పెంట వేంకట రమణకు చెందిన ఈ ఫ్యాక్టరీ మరమ్మత్తుల కోసం గత 15 రోజుల నుండి మూత వేశారని,ఒక వ్యక్తి మాత్రమే కాపలా ఉండేవాడని,అతను కూడా రాత్రి ఒంటి గంట సమయంలో ఇంటికి వెళ్లిపోయాడని, అటు తరువాత ఉదయం వచ్చి చూడగా తాళం పగులగొట్టి లోపల ఉన్న 17 మోటార్లు,13 మేకుల బస్తాలు,రెండు టివీ లు, ట్రాన్స్ఫార్మర్ లోని రాగి వైరు దొంగిలించుక వెళ్లారని తమకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఆ సమయంలో కరెంటు లేకపోవడంతో సి సి కెమెరాలు కూడా పనిచేయ లేదని వారు తెలిపారు. జరిగిన చోరీ ఘటనపై దర్యాప్తు చేపట్టామని, క్లూస్ టీం ని రంగంలోకి దించి దొంగల వేలిముద్రలను కూడా సేకరించామని వారు తెలిపారు.

# జిల్లా ఎస్పీకి 36 ఫిర్యాదులు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 19 : జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 36 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లెక్సీలను వెంటనే తొలగించకుంటే చర్యలు తప్పవు

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్ట్ 19 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అన్ని పురపాలక మరియు నగరపాలక సంఘ పరిధిలో ప్రజలకు ఇబ్బందికరముగా సెంట్రల్ మీడియన్స్ మరియు ఇతర పబ్లిక్ ప్రదేశములలో నెలకొల్పబడిన ప్లెక్సీలు, బ్యానర్లను వెంటనే తొలగించవలసినదిగా రాష్ట్ర పట్టణ మరియు గ్రామీణ సంచాలకులు వారు ఆదేశాలు జారి చేసినట్లుగా బాపట్ల పురపాలక సంఘ కమీషనర్ నిర్మల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పట్టణ మరియు గ్రామీణ సంచాలకుల ఆదేశాలను అనుసరించి పట్టణములో సెంట్రల్ మీడియన్స్ మరియు ఇతర పబ్లిక్ ప్రదేశములలో నెలకొల్పిన ప్లెక్సీలు మరియు బ్యానర్లు స్వచ్ఛందముగా వెంటనే తొలగింపచేసుకొని బాపట్ల పురపాలక సంఘమునకు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేయడమైనది. లేనియెడల సదరు వాటిని పురపాలక సంఘముచే తొలగింపచేసి చట్ట ప్రకారము తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు భవిష్యత్తులో సదరు పై తెలిపిన ప్రదేశములలో బ్యానర్లు, ప్లెక్సీలు ఏర్పాటు నిషేధమైనందున బాపట్ల పురపాలక సంఘానికి సహకరించి పట్టణ ప్రజలకు అసౌకర్యము లేకుండా మరియు పట్టణ సుందరీకరణలో అందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు.

# జూనియర్ డాక్టర్ మౌనికకు న్యాయం జరగాలి

## ఎస్ఎఫ్ఐ డిమాండ్



రాయల్ జర్నలిజం ( మద్దికేర ) ఆగస్టు 19 : కలకత్తాలో గత వారంలో జరిగిన వైద్యురాలపై అత్యాచారంలో నిందితులను కఠినంగా శిక్షించాలని పీజీ విద్యార్థిని మౌనిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దికేర మండలంలోని స్థానిక కె.వి.ఆర్ గర్ల్స్ స్కూల్ నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ రంగస్వామి, మండల వైద్యాధికారిని రాగిణి, మండల హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు దేవేంద్రప్ప లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ డాక్టర్లకు రక్షణ కల్పించాలని మౌనిక కుటుంబానికి న్యాయం చేయాలని అలాగే దేశంలో ఇలాంటి ఘటనలు జరగకుండా చట్టాలను మరింత బలంగా ఏర్పాటు చేయాలని అలాగే విద్యార్థినీలు సమాజంలో జరుగుతున్నటువంటి ఇలాంటి ఘటనలు తెలుసుకొని ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కడవల రవికుమార్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్న దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు ప్రజలకు ప్రాణాలను కాపాడే డాక్టర్లకు ఆసుపత్రిలో రక్షణ లేకుండా పోతుందన్నారు విధుల్లో ఉన్న డాక్టర్లే అత్యాచార్యులకు గురవుతుంటే దేశంలో పరిస్థితి ఎలా ఉన్నాయో అర్థం అవుతుందని అన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు తరుణ్. ఆదాం. మహానంది. ఎస్ఎఫ్ఐ నాయకులు. పాల్గొన్నారు.

# రాణా వెల్ఫేర్ ట్రస్ట్ వారిచే పాము కాటుకు ఉచిత హెూమియోపతి మందు పంపిణీ




రాయల్ జర్నలిజం ( నిజాంపట్నం ) ఆగస్టు 19 : కూచిపూడి శివారు గ్రామాలైన శ్రీరామపురము, గరువుపాలెం మరియు యానాది కాలని రైతులు రైతు కూలీలకు సోమవారం రాణా వెల్ఫేర్ సొసైటీ తరుపున పాము కాటుకు నాజ - 200 హెూమియోపతి మందు గ్రామ సర్పంచి అరవ శంకర్ రావు మరియు డా. కొలసాని పృథ్వీ నాయుడు అధ్వర్యంలో పంపిణీ చేసినారు. ఈ సందర్భముగా డా.పృథ్వీ మాట్లాడుతూ పాము కాటుకు గురి అయిన వెంటనే 5 బిళ్లలు పది నిమిషాలు తరువాత 5 బిళ్లలు మళ్ళి పది నిమిషాలు తరువాత 5 బిళ్లలు వేసుకొని దగ్గర్లో ఉన్న హాస్పిటల్ నందు చికిత్స కోసం వీలైనంత త్వరగా చేరే సమయం లో ఈ మాత్రలు రక్షణగా మరియు ప్రమాద తీవ్రత అరికట్టే విధంగా సహాయం చేయటమే పాము కాటుకు గురైన వ్యక్తి త్వరగా కోలుకుంటారు అన్నారు. సర్పంచ్ అరవ శంకర్ రావు మాట్లాడుతూ రాణా వెల్ఫేర్ సొసైటీ వారు పాము కాటుకు ఉచిత మందు పంపిణీ తమ గ్రామంలో చేసినందుకు వారికి మా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాణా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సుంకర సాంబశివరాయల్ మాట్లాడుతూ శ్రీరామపురం గ్రామ పెద్దలు కొలసాని వెంకటస్వామి నాయుడు కోరిక మీద ఉచిత హెూమియోపతి మందు పంపిణీ కార్యక్రమం చేశాము అన్నారు. అలాగే ఇతర గ్రామాలలో కూడా చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో రాణా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 19 : బ్యాంకు సేవలు ఉపయోగించుకుని ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. చినగంజాం మండలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ను కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులు ఏర్పాటు ద్వారా మన దగ్గర ఉన్న నగదును దాచుకోవటానికి బ్యాంకు ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడతాయన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా మరింతగా రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలు జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎస్ ఎల్ బి సి కన్వీనర్ జనరల్ మేనేజర్ సివిఎన్ భాస్కరరావు, ఒంగోలు రీజనల్ హెడ్ వి. రవికుమార్, డిప్యూటీ రీజినల్ హెడ్ బి.శ్రీనివాసరావు, కే.రామలింగేశ్వరరావు, నూతన బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ వి.ప్రదీప్ చంద్ర తదితరులు ఉన్నారు.

# బాధితుల నుంచి వచ్చిన అర్జీలు తక్షణమే పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 19 : బాధితుల నుంచి వచ్చిన అర్జీలు తక్షణమే నాణ్యతతో పరిష్కరించి మేలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కు విన్నవించారు. మొత్తంగా 91అర్జీలు రెవెన్యూ సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, పోలీస్, సిపిడిసిఎల్, మార్కెటింగ్, పురపాలక శాఖ, బోర్డ్, నీటిపారుదల, గృహ నిర్మాణ, చేనేత, దేవాదాయ, పంచాయతీరాజ్, స్కూల్ ఎడ్యుకేషన్ మొదలగు శాఖలకు సంబంధించి నమోదయ్యాయి. కలెక్టర్ తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి పరిశీలన, విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులకు పురమాయించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో అలసత్వం చేయరాదని అధికారులకు కలెక్టర్ తెలిపారు. అర్జీలు మీ పరిధిలో పరిష్కారం జరిగితే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు ఎందుకు వస్తారని కలెక్టర్ ప్రశ్నించారు. అర్జీదారుల సమస్యను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరించబడును:తాహాశీల్దార్ జీవన్ చంద్ర శేఖర్

రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 19 : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఫిర్యాదుదారులకు నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించబడుతుందని తాహాశీల్దార్ జీవన్ చంద్రశేఖర్ తెలిపారు, సోమవారం ఆయన స్థానిక తాహాశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి విన్నతులు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( గ్రీవెన్స్ సెల్) ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించబడునని ఆయన తెలిపారు, కావున మండల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తాహాశీల్దార్ కార్యాలయమునకు వచ్చి తమ ఫిర్యాదులు అర్జీ రూపంలో తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోగలరని ఆయన తెలిపారు, మండలంలోని శేషయ్య గారి పల్లెకు చెందిన తవారిపల్లె మంజుల సర్వే నంబర్ 452లో గల గ్రామనార్థం గల భూమిలో శేషయ్య గారి పల్లె వాసులందరికీ అప్పట్లో ఐదు సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు, అయితే తన ఐదు సెంట్ల స్థలంలో ఇంటిని అలాగే ఇంటి చుట్టూ ప్రహరీవా ల్ నిర్మించుకోవడం జరిగిందని అయితే తమ పక్క ఇంటివారు తమపై దౌర్జన్యం చేస్తున్నారని తమ ప్రహరీ వారి స్థలంలో ఉందని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మా ఐదు సెంట్లలోని మేము ఇంటి నిర్మాణం చేసుకున్నామని అయినప్పటికీ వారు ఇవేమీ పట్టించుకోకుండా గొడవకు వస్తున్నారని మా ఇంటి స్థలానికి హద్దులు నిర్ణయించి ఇవ్వాలని ఆమె తాహాశీల్దార్ ను కోరడం జరిగింది, అదేవిధంగా చెన్నూరు సరస్వతి నగర్ కు చెందిన అనుగోలు పార్వతి అనే మహిళ తమ ఇంటి ముందు రస్తా లేదని ముందు వారు మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ సమస్యను తీర్చాలంటూ ఆమె తాహసశిల్దార్ కు వినతి పత్రం



అందజేశారు, ఈ సమస్యలపై స్పందించిన తహాశీల్దార్ జీవన్ చంద్రశేఖర్ అర్జీదారులతో మాట్లాడుతూ, గ్రామనార్థం, గ్రామ కంఠం కు సంబంధించిన భూములైన, ఇంటి స్థలాలైన ఆయా గ్రామపంచాయతీ పరిధిలోని కార్యదర్శులకు తెలియజేయాలని ఆయన వారికి సూచించారు, గ్రామ కార్యదర్శులు ఇంటి పన్నులు, నీటి పన్నులు వసూలు చేస్తారు కాబట్టి అక్కడ సమస్యలు ఎక్కువగా వారికే తెలిసి ఉంటాయని, ఆయా సమస్యలను వారు పరిష్కరించగలరని ఆయన అర్జీదారులకు తెలిపారు, ఏవైనా కొలతలకు సంబంధించి ఉంటే ఆయా రికార్డులను బట్టి అధికారులు కొలతలు వేస్తారే తప్ప, నోటి మాటలతో నాకు ఇంత స్థలం ఉంది, అంటే కుదరదని ఆయన తెలిపారు, కాగా ఈ సమస్యలపై అర్జీదారులు కార్యదర్శి కలవడం జరిగిందని ఇది మాకు సంబంధించిన సమస్య కాదనితహాశీల్దార్ వద్దకు వెళ్లాలని సూచించినట్లు వారు తెలియజేశారు, అయినప్పటికీ అటు రెవిన్యూ అధికారులు ,ఇటు గ్రామపంచాయతీ అధికారులు ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపకపోవడంతో ప్రజలు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు, అటు గ్రామపంచాయతీ అధికారుల వద్దకు వెళితే, తాహాశీల్దార్ కార్యాలయానికి వెళ్లాలని, ఇటు తాహాశీల్దార్ కార్యాలయానికి వెళితే గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలని చెప్పడంతో ప్రజలు సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు.

## విధులపై శిక్షణా తరతులు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్టు 19 : భాధ్యతలు, విధులపై సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా తరతులు నిర్వహించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో భాను ప్రసాద్ మాట్లాడుతూ వ్యర్థ పదార్థాల నిర్వహణపై మూడు రోజులు పాటు శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు శిక్షణా తరగతులకు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డి సుధాకర్ రెడ్డి, పంచాయతీ పాలన అధికారి రమణ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎ.పి.పి.టి.డి. జై భీమ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



రాయల్ జర్నలిజం ( ఒంగోలు ) ఆగష్టు 19 : అంబేద్కర్ భవనంలో సోమవారం ఎపిపిటిడి జై భీమ్ ప్రకాశం జిల్లా కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రత్తిపాటి కిరణ్ బుజ్జి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వి.యస్. యస్.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి యమ్.యస్.రావు, రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ ల అధ్యక్షతన ఎ.పి.పి.టి.డి. జై భీమ్ అసోసియేషన్ (286/2023) ప్రకాశం జిల్లా సమావేశం ను, ఒంగోలు డిపో కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నూతన కమిటీని నియమించింది. ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా వి.ఆంజనేయులు, జిల్లా కార్యదర్శిగా యమ్. నాగేశ్వరరావు, కోశాధికారిగా ఎ.వెంకట్రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వీరు మర్యాద పూర్వకంగా ఆర్ యం ని కలిసి,నూతన కమిటీని పరిచయం చేశారు. అలాగే ఒంగోలు డిపో అధ్యక్షులు గా పి.రవి కుమార్ ని, డిపో కార్యదర్శి గా పి.కోటయ్యని, కోశాధికారి వై. కోటేశ్వరరావుని, కార్యవర్గ సభ్యులు గా, పి.దానియేలు ని,యమ్.లక్ష్మయ్యని,కె.అంజయ్యని,యస్.అగస్టీన్ ని,యమ్. జాను బాబుని ఏకగ్రీవంగా ఎన్నుకొని ఒంగోలు డిపో మేనేజర్ కి పరిచయం చేసినట్లు రాష్ట్ర కమిటీ తెలిపింది.

## కోటా నాయక్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




రాయల్ జర్నలిజం ( యర్రగొండపాలెం ) ఆగష్టు 19 : వై.పాలెం మండలం లోని వీరభద్రపురం గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని వెంకటాద్రిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వి.కోటా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అనంతరం శరీర రుగ్మతలతో బాధపడుతున్న 128 మందికి రోగులకు ఆయన వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముటుకూరి. అరుణ కుమారి, ఎంపీటీసీ పసుపులేటి వెంకట నారాయణ, మేకల. బాలకోటయ్య, గుడిపాటి నాగార్జున,యల్లారెడ్డి పల్లె ఎంపీటీసీ ఎం.ఆదిశేషు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భావదేవుని సన్నిధిలో ఘనంగా విఖనస జయంతి ఉత్సవం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 19 : శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి దేవస్థానం లో శ్రావణ మాసం పౌర్ణమి , శ్రావణ నక్షత్రం నాడు విఖానస ఆచార్య స్వామి వారి జయంతి సందర్భముగా ఆచార్య స్వామి వారికి ఉదయాన్నే స్నపన తిరుమంజనం, విశేష అర్చనలు అనంతరం స్వామి వారి గ్రామోత్సవం , అనంతరం విశేష అర్చనలు,గోష్ఠి కార్యక్రమం భావపురి వైఖానస సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. వైఖానస ఆగమ విశిష్టత గురించి తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ సలహాదారు నల్లూరి మోహన రంగాచార్యులు వివరించారు . వైఖానస ప్రముఖులు నారాయణం శ్రీనివాస మూర్తి , నారాయణం అప్పలాచర్యులు , బృందావనం శ్రీనివాస ఆచార్యులు , పెద్దింటి లక్ష్మి నారాయణ దంపతులు కి పురస్కారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నల్లూరి పాంచజన్య చార్యులు, విఖానస మూర్తి, శేషు బాబు,సత్యంబాబు, దీవి రాము, పరాసరం శ్రీనివాస్ రామ భార్గవ , కృష్ణ భార్గవ, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు ,ఆలయ అనువంశిక ధర్మకర్త రమణ బాబు తదితరులు పాల్గొన్నారు అని భావపురి వైఖానస సంఘం కార్యదర్శి బృందావనం గోపి చంద్ తెలియ చేసారు.

## పాఠశాలలో వసతులు కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయం: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

రాయల్ జర్నలిజం ( గన్నవరం ) ఆగస్టు 19 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం భోజన శాల నిర్మాణం కు దాతలు ముందుకు రావడం అభినందనీయమని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు... గన్నవరం నియోజకవర్గం బుద్ధవరం గ్రామం దావాజి గూడెం లో ముక్కామల జగదీశ్వరావు జిల్లా పరిషత్ హైస్కూలు నందు దాత మాగంటి మురళీ దంపతుల సహకారంతో రూ.29 లక్షల వ్యయం తో నిర్మించిన భోజన వసతి శాలను సోమవారం గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఆయన స్వయంగా భోజనాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన విద్య అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తోందని అన్నారు. మనుషుల కన్నా డబ్బు ను ఎక్కువగా ప్రేమిస్తున్న నేటి సమాజం లో విద్యార్థుల భోజనశాల నిర్మాణానికి రూ.29 లక్షలు ఇచ్చి దాత మాగంటి మురళి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారని చెప్పారు.ఇలాంటి వారిని



స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సేవా చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. విదేశాల్లో నేడు అనేక మంది ఆంధ్రులు స్థిరపడ్డారని అలాంటి వారు తాము పుట్టిన నేల కోసం ఎంతో కొంత సహాయం చేస్తే రాష్ట్ర దిశా దశ మారుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బుద్ధ వరం గ్రామ సర్పంచ్ బడుగు బాలమ్మ , డిఎస్పి మురళి , టిడిపి నాయకులు కారంపూడి సాంబశివరావు , గొంది నరేంద్ర , దొరబాబు , గొంది శివ కోటేశ్వరరావు, గూడవల్లి భవాని ప్రసాద్ , శ్రీనివాస్ , కొసరాజు రాము , గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆహారం మరియు పోషకాహార భద్రత పథకంలో భాగంగా కొర్ర పంటలో క్లస్టర్ డెమో



రాయల్ జర్నలిజం ( కొమరోలు ) ఆగస్టు 19 : కొమరోలు మండలం భావాపురం గ్రామంలో సోమవారం ఆహారం మరియు పోషకాహార భద్రత పథకంలో భాగంగా కొర్ర పంటలో క్లస్టర్ డెమో కార్యక్రమాన్ని స్థానిక మండల వ్యవసాయాధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొర్ర, సజ్జ, కంది, వరి మొదలైన పంటల సుస్థిరమైన ఉత్పత్తి మరియు ఉత్పదకత పెంచుట మరియు భూసారం పునరుద్దరణ దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆమె తెలిపారు. చిరుధాన్యాలు, అపరాలు వంటి పంటలు పండించడం ద్వారా రైతుల యొక్క ఆదాయ వనరులు పెంపొందించడం ఈ పథకం ఉద్దేశమని,సాంకేతిక పరిజ్ఞానం, సమగ్ర పంటల యాజమాన్యం, ప్రాసెసింగ్ మరియు విలువ జోడింపు మొదలైన పద్ధతులు అవలంబించడం వలన రైతుల యొక్క నికర ఆదాయం గణనీయంగా పెంచుకోవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు బి.నాన్సీ ఆర్నాల్డ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## గ్యాంబిలింగ్ నిర్వహిస్తున్న వ్యక్తులు అరెస్ట్



రాయల్ జర్నలిజం ( పిట్టలవాని పాలెం ) ఆగస్టు 19 : అక్రమంగా పేకాట మరియు గ్యాంబిలింగ్ ఆడుతున్న పలువురిని ఆకస్మిక దాడి చేసి చందోలు పోలీసులు అరెస్టు చేసారు. పిట్టలవాని పాలెం మండలం భవనంవారి పాలెం లో తమకు అందిన సమాచారం మేరకు చందోలు ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్యంబిలింగ్ ఆడుతున్న పలువురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2250 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎవరైనా ఇటువంటి గ్యాంబిలింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ హెచ్చరించారు.

## నేడు మేరిస్ స్టెల్లా ఆడిటోరియం లో చేనేత వస్త్ర ఫ్యాషన్ షో

### చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి



రాయల్ జర్నలిజం ( విజయవాడ ) ఆగష్టు 19: జాతీయం చేనేత వస్త్ర ప్రదర్శన ముగింపు వేడుకలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు నగరంలోని ఎన్టీఆర్ మార్గ్ (పంట కాలువ రోడ్) లోని మేరీ స్టెల్లా ఇండోర్ స్టేడియం లో చేనేత వస్త్రాలతో ఫ్యాషన్ షో నిర్వహించనున్నట్లు చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి తెలిపారు. "గాంధీ బునకర్ మేలా" పేరిట కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమంగా గా రెండు వారాలుగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ముగింపు వేడుకలను పురస్కరించుకుని మంగళగిరి కాటన్, ఉప్పాడ జందాని, బొబ్బిలి, వెంకటగిరి కాటన్ , పట్టు, మాధవరం పట్టు, చీరాల కుప్పడం,పాయకరావుపేట పట్టు, పొందూరు చీరలు, ధోతి మొదలగు చేనేత వస్త్రాలతో ఫ్యాషన్ షో నిర్వహించనున్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. జి.పద్మజా రెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శన సైతం ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ ముగింపు వేడుకులకు ముఖ్య అతిధిగా చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హాజరు కానున్నారు. వస్త్ర ప్రదర్శనకు ప్రవేశము ఉచితము కాగా, అన్నిరకాల చేనేత ఉత్పత్తులు ఉత్పత్తి ధరలకే ఇక్కడ అందుబాటులో ఉండనున్నాయి. విజయవాడ, పరిసర ప్రాంత ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి, చేనేత కళాకారులను ప్రోత్సహించాలని, చేనేత, జౌళి శాఖ కమీషనర్ రేఖారాణి కోరారు.

## ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ మహిళను కాపాడిన పోలీసులు

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 19 : జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన సూర్యలంక సముద్రతీరానికి అధిక సంఖ్యలో యాత్రికులు వస్తుంటారు. దానికి అనుగుణంగా యాత్రికుల రక్షణకోసం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, మెరైన్ పోలీసులు సముద్రతీరంలో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. సోమవారం సూర్యలంక సముద్రతీరంలో ఆత్మహత్యకు యత్నించిన వివాహిత మహిళను అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, మెరైన్ పోలీసులు, గజఈతగాళ్లు కాపాడారు. విజయవాడ నగరంలోని ఇబ్రహీంపట్నంకు చెందిన 25 సంవత్సరాల వయస్సు గల చందోలు లక్ష్మి అను మహిళ కుటుంబ సమస్యల కారణంగా సూర్యలంక సముద్రతీరంకు వచ్చి ఆత్మహత్యకు యత్నించింది. ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో సముద్రంలో ఎక్కువలోతుకు ఒంటరిగా వెళుతుండడంతో అది గమనించిన అవుట్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది హ్యాండ్ మైక్ ద్వారా హెచ్చరిస్తున్న పట్టించుకోకుండా సముద్రంలోపలకి వెళుతుండడంతో అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, మెరైన్ పోలీస్ లు, గజఈతగాళ్లు సముద్రంలోకి



వెళ్ళి మహిళను కాపాడి ఒడ్డుకు చేర్చారు. వివాహిత మహిళ ఆత్మహత్యకు యత్నించిన ఘటన గురించి తెలుసుకున్న బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ కె.గంగాధరరావు జిల్లా ఎస్పీ ఆదేశాలతో వెంటనే సూర్యలంకకు చేరుకొని మహిళ గురించిన వివరాలను తెలుసుకున్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో నివాసముండే మహిళ తల్లిదండ్రులను పిలిపించి, వారి సమక్షంలో ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహించి, క్షేమంగా వారికి అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆత్మహత్య సమస్యలకు పరిస్కారం కాదు, క్షణికావేశంలో తీసుకునే అనాలోచిత నిర్ణయాల వలన ప్రేమతో పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు తీరని శోకం కలుగుతుందన్నారు. సరైన రీతిలో అలోచించి ప్రయత్నిస్తే ప్రతి సమస్యకు పరిస్కారం తప్పనిసరిగా ఉంటుందన్నారు. ఎటువంటి సమస్యనైనా దైర్యంగా ఎదుర్కోవాలన్నారు. కుటుంబ కలహాలు ప్రతి సంసార జీవితంలో ఉంటాయని, ఆ సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకోవాలని లేదా పోలీస్ శాఖను ఆశ్రయిస్తే సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరితగతిన స్పందించి, సమయస్ఫూర్తిగా వ్యవహరించి మహిళ ప్రాణాలను రక్షించిన మెరైన్ హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుళ్లు సోమేశ్వరరావు, పున్నయ్య, హెూంగార్డు పి.రమేష్, ఇబ్రహీం బేగ్, నాగరాజు, నాయుడు శ్రీను, నరసింహామూర్తి, గజఈతగాళ్లను, బాపట్ల రూరల్ సిఐని ఎస్పీ అభినందించారు. అప్రమత్తంగా వ్యవహరించి తమ కుమార్తె ప్రాణాలను కాపాడిన జిల్లా పోలీస్ యంత్రాంగానికి, యాత్రికుల రక్షణకోసం సూర్యలంక సముద్రతీరంలో పటిష్ట భద్రత చర్యలు తీసుకొని, జిల్లా పోలీస్ యంత్రాంగం, గజఈతగాళ్ల సమర్ధవంతంగా విధులు నిర్వహించేలా తీర్చిదిద్దిన జిల్లా ఎస్పీ కి మహిళ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పంటల యాజమాన్య పద్ధతులు పాటించాలి : మండల వ్యవసాయ అధికారి

రాయల్ జర్నలిజం ( మీద ) ఆగస్టు 19 : మండల కేంద్రమైన మద్దికేరలో మండల వ్యవసాయ అధికారి యు రవి మాట్లాడుతూ. గత వారం రోజులుగా మండలంలో సమృద్ధిగా వర్షాలు వస్తున్నాయని. వర్షం వల్ల పంట పెరుగుదలకు దోహదపడుతుందని అన్నారు. కంది పంట. ప్రస్తుతం. 50 నుండి 70 రోజుల. దశలో ఉన్నది గనుక రైతులు 20 నుండి 25 కిలోల. 20. 20. 0. 13. మరియు 15 కిలోల పొటాషియం వేసుకుంటే పంట పెరుగుదలను. తోడ్పడుతుంది. అదేవిధంగా పురుగు యాజమాన్యానికి కందిలో పిండి నల్లి ఆశించి మొక్కలపై మజ్జిగ లాంటి మచ్చలు ఏర్పడతాయి దీనిని నివారణకు. పాపినోపాస్. మరియు. కురక్రాన్. 400 మి. ఎకరానికి పిచికారి చేసుకోవాలి. అదే ఎక్కడైనా వడ తెగులు ఉంటే వెంటనే కాపర్. హర్షి క్లోరైడ్. సి. 0.0 500 మి. లి. ఎకరానికి. తడిచేలా పిచికారి చేసుకోవాలి. అదేవిధంగా. వేరుశెనగ పంటకు. 40 నుండి 45 రోజులు పంటకు పూత దశలో. 200 కిలోల జిప్సమును. మొక్కల మొ దల దగ్గర వేసి. అంతర్ సేద్యం చేసుకోవాలి ఈ విధంగా చేసుకోవడం వలన మొక్కలకు కాలుష్యం సల్ఫర్. పోషకాలు అంది. గింజలలో నూనె శాతం పెరుగుతుంది. అదేవిధంగా వేరుశనగ పచ్చి పురుగు నివారణకు. ఫోరం దానా లి. కురోజన్ అనే మందును. 0.3 మిల్లీ మీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. వివిధ పంటల తెగులు పై. ప్రజలు వ్యవసాయ అధికారులు సంప్రదించాలని అన్నారు.

# అన్నా చెల్లి అక్క ప్రేమకు ప్రతిరూపం రాఖీ పౌర్ణమి



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్ట్ 19 : రామసముద్రం మండలంలో ఘనంగా రాఖీ పండుగను జరుపుకొన్నారు.రాఖీ పండుగను పురస్కరించుకుని సోమవారం అన్నలకు తమ్ముళ్లకు నుదుటతిలకం దిద్ది, దీపాన్ని ముక్కించి యేన బద్ధో మహా బల:తేనత్వమబిబద్నామి రక్షేమా చలమాచల -అనే శ్లోకాన్ని పటించి రాఖీ కట్టి మిటాయి తినిపిచ్చిఅక్కకు తమ్ముళ్లు, అన్నలకు చెల్లెల్లను న మస్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలంతా ఘనంగా జరుపుకొనే.రక్షాబంధన పండగ సోదర బావానికి ప్రతీకగానిలుస్తుందన్నారు జీవితాంతం తనకు అండగా ఉండాలని ఆడ బిడ్డలు తమ అన్న దమ్ములకు,అనురాగలతో చేతికి రాఖీ కట్టడం గొప్పసాంప్రదాయ ఉద్దేశం అన్న చెల్లి.అక్క తమ్ముళ్ళు జరుపుకునే మహత్తరమైన అనుబంధాల పండుగ రాఖీ పండుగ.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి :ఎంపిడిఓ పోలప్ప



రాయల్ జర్నలిజం ( ములకలచెరువు ) ఆగస్టు 19 : గ్రామాలలో వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో పోలప్ప తెలిపారు. సోమవారం మొలకలచెరువు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులపాటు (ఏపీఎస్ఐఆర్ డిపి) ఆర్ వారిచే శానిటేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో పరిశుభ్రతను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు మురుగునీటి కాలువలు శుభ్రత, నీరు నిల్వ ఉండే చోట బ్లీచింగ్ పిచికారి చేయడం, తాగునీటి ట్యాంకులు శుభ్రపరచడం చేపట్టాలన్నారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో వీధి దీపాలు ఎప్పటికప్పుడు అమర్చడం వంటివి చేపట్టాలన్నారు. అదేవిధంగా వ్యాధులు ప్రబలకుండా ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొనేలా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వీటిపై పంచాయతీ కార్యదర్శిలు సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి, ఏఈ బాలసుబ్రమణ్యం, మండలంలోని పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు కార్యదర్శులు పాల్గొన్నారు.

# పొట్టేళ్ల దాడిలో మహిళకు తీవ్ర గాయాలు



రాయల్ జర్నలిజం ( ములకలచెరువు ) ఆగస్టు 19 : పొట్టేళ్ల దాడిలో మహిళ తీవ్ర గాయపడ్డ సంఘటన ములకలచెరువు మండలంలో సోమవారం వెలుగు చూసింది. ఘటన పై బాదితురాలి కుటుంబ సభ్యులు, మదనపల్లె సర్వజన భోధన ఆస్పత్రి ఔట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాలు మండలంలోని బురకాయలకోట పంచాయతీ, ఎర్రగుడివారి పల్లెకు చెందిన వెంకటరమణారెడ్డి భార్య సిద్ధమ్మ(55) గొర్రెలను మేపుకొని జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం గొర్రెల మందలో రెండు పొట్టేళ్లు పొట్లాడుకుం టుండగా వెళ్లి అడ్డు కుంది. అగ్రహంతో ఉన్న పొట్టేళ్ళు ఆమె మీదనే దాడి చేయడంతో కాళ్లు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడిం ది. కుటుంబీకులు వెంటనే బాదితురాలిని చికిత్స కోసం 108లో మదనపల్లె సర్వజన బోధనాసుఅస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం అందిం చారు. దీంతో బాధితురాలు ప్రాణాపాయం తప్పి కోలుకుంటోంది.

# ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల కరపత్రాలు విడుదల



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 19 : ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల సందర్భంగా ఆగస్టు 21 నుండి 27 వరకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రాలను రాయచోటి టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ విడుదల చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో క్రీడలు ఆడటం చాలా అరుదు గా కనిపిస్తుందని దీనివలన విద్యార్థులు మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురి అవుతూ శారీరక దృఢత్వాన్ని కూడా కోల్పోతున్నారని అన్నారు. క్రమంగా క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసం , ప్రశాంతత కలుగుతాయి అన్నారు. క్రీడల వలన విద్యార్థులు ఒత్తిడిని జయించగలుగుతారు అని వారన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో నిర్వహించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, నాయకులు రఘుపతి, విజయ్, వాసుదేవ నాయక్, కుమార్ నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కీలక పదవుల రేసులో సుగవాసి ప్రసాద్ బాబు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 19 : నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీ కీ సేవలు అందించిన సుగవాసి కుటుంబం. గెలుపోటములతో సంబంధం లేకుండా టీడీపీ క్యాడర్ ను కంటికి రెప్పలా కాపాడుకున్న నేపథ్యం. రెండు సార్లు చెజారిన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం. అయినా సరే పార్టీ ని, పార్టీ క్యాడర్ ను ముందుండి నడిపించిన తీరు. రాజంపేట పార్లమెంట్ వ్యాప్తంగా బలమైన అనుచరగఘణం తో పాటు కాపుల్లో, బీసీల్లో, ముస్లిం మైనారిటీలలో బలమైన పట్టు కలిగిన కుటుంబం. 2024 ఎన్నికల్లో రాయచోటి, రాజంపేట నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థుల కోసం కష్టించిన తీరు, అన్నింటికీ మించి 2026 లో జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో భవిష్యత్తు నాయకత్వ అవసరాల దృష్ట్యా సుగవాసి ప్రసాద్ బాబు కు గట్టి ప్రాధాన్యత ఇచ్చే ఆలోచనతో టీడీపీ యువనేత నారా లోకేష్ ఉన్నట్టు సమాచారం. ఇందులో భాగంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లలో ఏదో ఒకటి కేటాయిస్తారన్న చర్చ సర్వత్రా వినిపిస్తోంది.

# ప్రభుత్వ రికార్డులకు నిప్పు పెట్టిన నిందితులు ఎవరో బయటపెట్టండి

- కొండను తోవ్వి ఎలుకను కూడ పట్టని రాష్ట్ర ప్రభుత్వం
- కబ్జదారుల కోసం భూబాధితులకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- భూకబ్జాదారులతో రాష్ట్ర ప్రభుత్వం మిలాకత్ అయిందా?
- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి



రాయల్ జర్నలిజం ( కురబలకోట ) ఆగస్టు 19 : మదనపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు,పేదల భూములను కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే మురళి మాట్లాడుతూ మదనపల్లి పట్టణం మరియు పట్టణానికి ఆనుకుని ఉన్న రెవెన్యూ పంచాయతీలలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు చెరువులు,వాగులు,వంకలు,కబ్జా అయ్యాయని గతంలో రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని అన్నారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ రికార్డులను నిప్పు పెట్టిన నిందితులను ఇప్పటివరకు పట్టుకున్న పరిస్థితి లేదన్నారు. ఈ సంఘటన జరిగే దాదాపు నెల కావస్తున్న ఏ ఒక్క భూకబ్జాదాన్ని అరెస్టు చేసిన పరిస్థితి లేదని,రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటన పైన మొదట కనపరిచిన చొరవ ఇప్పుడు కనిపించడం లేదని కబ్జాదారులు తో ప్రభుత్వం మిలాకత్ అయిందా అనేటువంటి అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైన భూ బాధితులు పెట్టుకున్న నమ్మకాలు గాలికి పోయేలాగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొండను తవ్వి ఎలకను కూడా పట్టలేదన్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం భూబాధితులకు న్యాయం చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాధవ్ తిరుమల సూరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

- రాష్ట్ర డిజిపి నుంచి ప్రశంసా పత్రాలు పొందిన వైనం
- అభినందించిన గౌరవ జిల్లా కలెక్టర్, ఎస్పీలు





రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 19 : రాష్ట్రస్థాయిలో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల మార్చ్ ఫాస్ట్ లో ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్ విద్యార్థులను సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి కలెక్టర్ ద్వారా అభినందనలు పొందిన వారిలో రామసముద్రం మండలం ఏపీ మోడల్ స్కూల్ స్కౌట్ విద్యార్థి ఎస్ నిజాముద్దీన్, గాలివీడు మండలం నూలివీడు జిల్లా పరిషత్ హైస్కూల్ గైడ్ విద్యార్థినిలు భవిత, నసీబ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కౌట్ విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించుకొని రోల్ మోడల్ గా ఎదగాలని ఆకాంక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన మార్చ్ ఫాస్ట్ లో ప్రతిభ చూపి జిల్లాకు పేరు తేవడం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తన కార్యాలయంలో ప్రతిభ చూపిన స్కౌట్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో మార్చ్ ఫాస్ట్ నందు ప్రతిభ చూపి రాష్ట్ర డిజిపి నుంచి ప్రశంసా పత్రాలు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, స్కౌట్ మాస్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వైభవంగా పౌర్ణమి పూజ వేడుకలు

### శ్రీ వీరాంజనేయ స్వామి దర్శించుకున్న భక్తులు

### అర్ధగిరిని తలపించిన గుంతల పేట శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్ట్ 19 : మండలంలోని గుంతల పేట గ్రామంలో వెలసి ఉన్న ప్రముఖ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయాలలో పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాలలో చలువ వందిల్లు మామిడి తోరణాలు పలు రకాల పుష్పలతో ఆలయ ప్రాంగణం ముస్తాబు చేశారు.స్వామి వారికి ఉదయం ప్రత్యేక అభిషేకాలు అర్చనలు, విశేష అలంకరణలు భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు ఆలయ పూజారు లు అందజేశారు. భారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు అర్ధగిరిని తలపించిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం రోజురోజుకి అంచలం చెలుగా అభివృద్ధి పదంలో నడుస్తున్న దేవాలయం రాత్రి పలు గ్రామాల్లో ఉన్న వీరాజంజనేయ స్వామి ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలు కోలాట భజనలు, రామకీర్తనలు, హరికథ నాటకాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పలు ఆలయాల వద్ద అన్న దానం నిర్వహిం చారు.అలాగే గుంతలపేట గ్రామంలోవెలిసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మండలంలో ని పౌరానిక నాటకాల కళాకారులచే శ్రీకృష్ణ, గైడు నాటకం నిర్వహించడం జరిగింది. ఈ నాటకాన్ని తిలకించడానికి చుట్టు పక్కల గ్రామస్తులు వీక్సించారు.ఈ కార్యక్రమం లో ఆలయ పూజారులు,నిర్వాహుకులు గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో బీరు సీసాలతో దాడి

### ఒక వ్యక్తికి గాయాలు - నలుగురు అరెస్ట్

రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 19 : మద్యం మత్తులో ఒక వ్యక్తిపై నలుగురు దాడి చేసిన ఘటనలో వ్యక్తికి గాయాలు కాగా నలుగురిని అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ పురుషోత్తం రాజు తెలిపారు, ఈ దాడి పై పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, ఆదివారం మధ్యాహ్నం సమయంలో శ్రీనివాసులు రెడ్డి, శివ, ప్రసాద్, రాజ ,అనే నలుగురు వ్యక్తులు చెన్నూరు పెట్రోల్ బంక్ సమీపంలో మద్యం సేవిస్తూ ఉండగా అక్కడికి గంధం సుబ్బరాయుడు, అలియాస్ పెద్ద చిలక అనే వ్యక్తి రాగ అందరూ కలిసి మద్యం సేవించడం జరిగిందన్నారు, అయితే మధ్యలో గంధం సుబ్బరాయుడు అనే వ్యక్తి ఇంటికి వెళ్లి పిడిబాకు తీసుకొని వచ్చి వారితో వాగ్వాదానికి దిగడం జరిగిందన్నారు, నలుగురు వ్యక్తులపై అతను పిడిబాకు తో దాడి చేయ పోగ వారు బీరు సీసాతో గంధం సుబ్బరాయుడు అలియాస్ చిలక ను తలపై కొట్టడంతో సుబ్బరాయుడుకు గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు, గాయపడిన సుబ్బరా యుడు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.4 గురు వ్యక్తులపై బాధితు డుఫిర్యాదు చేయగా, నలుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ పురుషోత్తం రాజు తెలిపారు.

# కొండపేట గ్రామంలో బలరామ పూర్ణిమ మహోత్సవం

### బలరామకృష్ణులకు ప్రత్యేక అభిషేక పూజలు



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 19 : అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం( ఇస్కాన్) కొండపేట గ్రామంలో వెలసిన ఇస్కాన్ భజన కుటీరం భక్తులు నిర్వాహకులు సహకారంతో సోమవారం బలరామ పూర్ణిమ మహోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. పౌర్ణమి నాడు బలరాముడు జన్మించడంతో కొండపేట గ్రామంలోని రామ మందిరంలో బలరామకృష్ణులకు ప్రత్యేక అలంకరణతో మందిరాన్ని ఏర్పాటు చేశారు.ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు మంగళ హారతి. ఉదయం5.30 నిమిషముల నుండి7.30 నిమిషముల వరకు జపం నిర్వహించారు. ఉదయం8.30 నిమిషముల నుండి11.15 వరకు భజన కీర్తన నిర్వహించారు. ఉదయం 11.15. గంటల నుంచి బలరామకృష్ణులకు శంకభిషేకం 11.40 నిమిషాల వరకు నిర్వహించారు . అనంతరం బలరామకృష్ణులకు పుష్పాభిషేకం నిర్వహించారు .మధ్యాహ్నం 12 గంటల నుంచి పంచహారతి నిర్వహించారు . భక్తులు కు తీర్థప్రసాదాలు అందజేశారు.మధ్యా హ్నం 12 గంటల నుంచి భక్తులకు మహా ప్రసాద వితరణ చేశారు. అన్న ప్రసాద వితరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఇస్కాన్ భక్తులు అక్కడికి వచ్చిన వారికి ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి కొండపేట గ్రామంలో బలరామకృష్ణులతో నగర సంకీర్తన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఇస్కాన్ భక్తులు. ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు జమ్మలమడుగు కడప మైదుకూరు కమలాపురం చెన్నూరు వివిధ ప్రాంతాల నుంచి ఇస్కాన్ భక్తులు ప్రజలుతరలి వచ్చారు. బలరాం పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

# జగన్‌పై విష్ణుకుమార్ రాజు సంచలన వ్యాఖ్యలు

విశాఖపట్నం: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు.సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ బిజెపిలోకి వస్తే తీసుకోమని స్పష్టం చేశారు. బీజేపీలో వైసీపీ విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. వైసీపీని తమ పార్టీలో విలీనం చేసుకొని తమను కూడా నాశనం అయిపోమంటారా? అని ప్రశ్నించారు.లక్షల కోట్లు దాచుకున్న డబ్బులు బెంగళూరు ప్యాలెస్‌లో పెట్టారు.. అందుకే తరుచు జగన్ అక్కడికి వెళ్తున్నారని అన్నారు. "బెంగళూరు ప్యాలెస్ పై రైడ్ చేయాలి కదా? ..సిబిఐ, సిఐడి, ఏసిబి ఏమి చేస్తోంది? జగన్ ఫ్లైట్‌లో ప్రయాణిస్తున్నప్పుడు కూడా చెక్ చేయాలి . జగన్ పార్టీ 151 స్థానాల నుంచి...11 స్థానాలకు దిగజారిపోతారని ఎవరైనా ఊహించారా?.. అంటూ వ్యాఖ్యలు చేశారు. 11 స్థానాలు గెలుచుకున్న వైసీపీకి ప్రతి పక్ష హోదా ఇస్తే... తమకు కూడా ఒక హోదా కావాలన్నారు. కళ్లు మూసుకుంటే మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ కలలు కంటున్నారని.. కళ్లు మూసుకుంటే కోమాలోకి వెళ్లిపోతారంటూ ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఐదు సీట్లు కూడా రావని... రాసి పెట్టుకోవాలని అన్నారు.

**బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై..**

బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై కూడా మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం నుంచి ఇబ్బందికర పరిస్థితికి వెళ్లిపోయిందన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనంపై తెలంగాణ బీజేపీ నేతలు మాట్లాడితే బాగుటుందని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

# మమతా బెనర్జీ రివర్స్ అటాక్.. బీజేపీ నేతలు, డాక్టర్లకు బెంగాల్ పోలీసుల సమన్లు..



న్యూఢిల్లీ : కోల్‌కతా వైద్యురాలి ఘటనపై అన్ని వైపుల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న సీఎం మమతా బెనర్జీ రివర్స్ అటాక్ మొదలుపెట్టింది. ఈ ఘటనపై ఆరోపణలు చేసిన పలువురికి బెంగాల్ పోలీసులు సమన్లు జారీ చేశారు.31 ఏళ్ల వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటనలో తప్పుడు సమాచారం వ్యాప్తికి సంబంధించి కోల్‌కతా పోలీసులు బీజేపీ నాయకురాలు లాకెట్ ఛటర్జీ, కునాల్ సర్కార్, సుబర్నో గోస్వామి అనే ఇద్దరు వైద్యులకు సమన్లు జారీ చేశారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు తమ ముందు హాజరుకావాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు.31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ ఆగస్టు 9న ప్రభుత్వ ఆధీనంలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని సెమినార్ హాలులో దారుణంగా హత్యకు గురైంది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. బెంగాల్‌తో పాటు దేశవ్యాప్తంగా డాక్టర్లు, ప్రజలు బాధితురాలకి న్యాయం చేయాలని నిరసన తెలిపారు. ఈ కేసులో వైద్యుడు గోస్వామి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పోస్టుమార్టం నివేదికని చూశానని, ఇందులో బాధితురాలి శరీరంలో 150 మిల్లిగ్రాముల వీర్యం ఉందని, సామూహిక అత్యాచారానికి సంబంధించిన దిగ్భ్రాంతికరమైన విషయాలు ఉన్నాయని అన్నారు. అయితే, కోల్‌కతా పోలీసులు ఈ వాదనల్ని అవాస్తమని ఖండించారు. పోస్టుమార్టం నివేదికలో అలాంటి ఫలితాలు లేవని, ఇది తప్పుడు సమాచారమని చెప్పారు. బాధితురాలి పేరు, ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు బీజేపీ నేత లాకెట్ ఛటర్జీని ప్రశ్నించే అవకాశం ఉంది.అయితే, కోల్‌కతా పోలీసులు తనకు సమన్లు జారీ చేయడంపై లాకెట్ ఛటర్జీ స్పందించారు. "ఆర్జీ కర్ కేసులో బాధితురాలు ఇంకా విచారణ కోసం వేచి ఉంది. కానీ కోల్‌కతా పోలీసులు ఇప్పుడు ఒకే పని పెట్టుకున్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రతిపక్ష నాయకులు, సాధారణ ప్రజల పోస్టులను అంచనా వేస్తున్నారు. ప్రతిపక్షాలు ఏం చేస్తున్నాయో చూడటానికి ప్రభుత్వం పోలీసుల్ని ఉపయోగించింది." అని పోస్ట్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.లాల్‌బజార్‌లోని కోల్‌కతా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో హాజరు కావాల్సిందిగా తనకు సమన్లు ??అందాయని కార్డియాలజిస్ట్ డాక్టర్ సర్కార్ ధృవీకరించారు. ఇదిలా ఉంటే, శనివారం ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ సుదీప్ ఘోష్‌ని సీబీఐ అధికారులు వరసగా రెండో రోజు ప్రశ్నించారు. ఆగస్టు 09న ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈ కేసులో వైద్యులు, ఇంటర్న్లు, పోలీసు అధికారులతో సహా 40 మంది వ్యక్తుల్ని సీబీఐ ప్రశ్నిస్తోంది.

# ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ ఆ నేతకు ఫిక్స్ చేశారా ?



అమరావతి : ఏపీలో కాపులు ఈ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో ఎంతో కీలకంగా వ్యవహరించారు. ఇక చంద్రబాబు 2014లో ముఖ్యమంత్రి అయినప్పుడు కాపుల కోసం ప్రత్యేకంగా కాపు కార్పొరేషన్ తీసుకు వచ్చారు. అప్పుడు ఈ కాపు కార్పొరేషన్‌కు మాజీ మంత్రి.. సీనియర్ నేత కొత్తపల్లి సుబ్బారాయుడుకు చైర్మన్ పదవి ఇచ్చారు. అయితే ఆయన ఎన్నికలకు ముందు పార్టీ మారిపోయారు. ఇదంతా గతం.. ఇక ఇప్పుడు మళ్లీ చంద్రబాబు అధికారం లోకి రావడంతో పాటు కాపులకు రిజర్వేషన్ దామాషా పద్ధతిలో ఇస్తామని హామీ ఇచ్చారు.అయితే ఇప్పుడు కీలకమైన కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి కోసం చాలా మంది పోటీ పడుతున్నారు. ఎవరికి వారు తమకున్న పరిచయాలతో పార్టీ అగ్ర నేతలను ప్రసన్న చేసుకునేందుకు పోటీ పడుతున్నారు. ఈ పదవి కోసం టీడీపీ లోనే చాలా పోటీ ఉంది అనుకుంటే.. అటు జనసేనకు చెందిన కాపు నేతలు కూడా పోటీ పడుతున్నారు. పవన్ ద్వారా ఈ పదవి మన పార్టీకే ఉండాలంటూ లాబీయింగ్ చేస్తున్నారు.ఈ పదవి కోస్తాంధ్ర జిల్లాలకు చెందిన నాయకుడికి ఇవ్వాలని ఈ ప్రాంతానికి చెందిన వారు గట్టి గా పట్టుబడుతున్నారు. చాలా మంది పేర్లు వినిపిస్తున్నా.. ప్రధానంగా ఆకుల రామకృష్ణ పేరు తొలి వరుసలో ఉందని తెలిసింది. ఈయన మాజీ స్పీకర్ బాలయోగికి ముఖ్య అనుచరుడుగా ఉండేవారు. ఆకులకు అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, రాష్ట్ర మంత్రి సుభాష్, రెడ్డి సుబ్రమణ్యం, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్పలు ఆశీస్సులు మెండుగా ఉండడంతో ఆయన వైపే మొగ్గు చూపుతారా ? అన్న చర్చ నడుస్తోంది.

# ముందుగా సోదరితో జగన్.. తరువాత కాంగ్రెస్‌తో.. రాజీకి ట్రబుల్ షూటర్ ఎంట్రీ!



అమరావతి : కాంగ్రెస్ కు జగన్ దగ్గరవుతున్నారా? ఆ ప్రయత్నాలు బెంగళూరు నుంచి ప్రారంభమయ్యాయా? ట్రబుల్ షూటర్ ఒకరు రంగంలోకి దిగారా? ఆయనే కాంగ్రెస్ జగన్ మధ్య రాజీ చేస్తున్నారా?అటు షర్మిలను సైతం సోదరునికి దగ్గర చేసే ప్రయత్నం జరుగుతోందా? అంటే మాత్రం సూటిగా సమాధానం లేదు. కానీ అటువంటి సంకేతాలు వస్తున్నట్లు మాత్రం అనుమానాలు ఉన్నాయి. మొన్న ఆ మధ్యన జగన్ ఢిల్లీలో ధర్నా చేశారు. ఏపీలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపిస్తూ ఢిల్లీ బాట పట్టారు. ఇండియా కూటమిలో ఉన్న పార్టీలన్నీ జగన్ కు మద్దతు తెలిపాయి. లోక్ సభలో సైతం ఏపీలో శాంతిభద్రతలపై ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే కాంగ్రెస్ మాత్రం నేరుగా మాట్లాడలేదు. ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ అనుమతి లేకుండా, గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా.. ఆ పార్టీలు ముందుకు వచ్చాయా? అన్నది ప్రశ్న. అయితే జరిగింది ఏదో జరిగింది. ఇకనుంచి మా పక్షానికి వచ్చెయ్.. అని కాంగ్రెస్ పార్టీ జగన్ కు కబురు పెట్టినట్లు సమాచారం. అందుకే జగన్ ఇండియా కూటమికి దగ్గర అయినట్లు తెలుస్తోంది. అయితే ఏపీలో ఉండగా జాతీయస్థాయిలో మిగతా పార్టీలతో సయోధ్య కుదరదని.. ఆ తరహా రాజకీయాలు చేయలేమని.. అందుకు బెంగళూరు అయితే సరిపోతుందని.. అందుకే జగన్ అక్కడికి మకాం మార్చినట్లు తెలుస్తోంది.

**కర్ణాటకలో పెద్దాయన**

కర్ణాటక కు చెందిన ట్రబుల్ షూటర్ అప్పటికే రంగంలోకి దిగిపోయారు. ముందుగా ఫ్యామిలీ మ్యాటర్ సెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మీరు దెబ్బలాడుకోవడం వల్ల ప్రత్యర్థి కి లాభం జరుగుతుందని జగన్ తో పాటు సోదరి షర్మిలకు గుర్తు చేసినట్లు తెలుస్తోంది. ముందుగా మీరు కలిస్తే తప్ప.. బలం పెరగదు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని సూచించినట్లు సమాచారం. ఇందుకు ఉభయులు మెత్తబడినట్లు తెలుస్తోంది. ఇంతవరకు వారిద్దరు ఎదురు పడలేదని.. ఒకే వేదిక మీదకు తెచ్చేందుకు ఆ పెద్దాయన ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

**విలీనానికి విముఖత**

అయితే కాంగ్రెస్ హై కమాండ్ నుంచి..వైసీపీ విలీన ప్రక్రియ గురించి ప్రస్తావన వచ్చినట్లు తెలుస్తోంది. అయితే 40 శాతం ఓటు బ్యాంకు ఉన్న పార్టీని విలీనం చేయమనడం మంచి పద్ధతి కాదని జగన్ వారించినట్లు సమాచారం. అయితే అది కేవలం కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అన్న విషయం గుర్తుంచుకోవాలని. కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయితే.. జాతీయస్థాయిలో పుంజుకుంటే.. వైసిపి ఓటు బ్యాంక్ టర్న్ కావడం ఖాయమని కాంగ్రెస్ నాయకత్వం వాదించినట్లు తెలుస్తోంది. ఇండియా కూటమిలో పనిచేస్తామని.. కాంగ్రెస్ నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధమని.. కానీ విలీనం చేసే ప్రసక్తి లేదని వైసీపీ నాయకత్వం తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది.

**పరిస్థితికి అనుగుణంగా నిర్ణయాలు**

అయితే రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. వచ్చే ఐదేళ్లలో జరిగే పరిణామాలకు అనుగుణంగా వైసీపీలో మార్పు రావచ్చు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ సైతం జగన్ విషయంలో కీలక నిర్ణయం తీసుకోవచ్చు.

# స్మితా సబర్వాల్ బంపర్ ఆఫర్.. లక్ష గెల్చుకునే అద్భుత అవకాశం!

హైదరాబాద్ : ప్రతి ఒక్కరి డబ్బు అనేది చాలా ముఖ్యమైనది. అందుకే ఆ ధనం కోసం రేయింబవళ్లు కష్టపడుతుంటాము. ఇది ఇలా ఉంటే.. కొన్ని సందర్భాల్లో ఒక్కేసారి భారీగా నగదు పొందే అవకాశాలు వస్తుంటాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలు, పోటీలు నిర్వహించి..భారీగా నగదు ఇస్తుంటారు. అలానే తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఓ బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఒక చిన్న ఐడియా ఇవ్వండి..లక్ష గెలవండి అంటూ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ ప్రకటన చేశారు. పూర్తి స్టోరీ ఏమిటో ఇప్పుడు చూద్దాం.%ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గత ప్రభుత్వంలో సీఎంవో కార్యదర్శిగా ఆమె పని చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవలే సివిల్స్ పరీక్షల్లో దివ్యాగులకు రిజర్వేషన్లపై ఆమె పోస్టు చేయడం.. ఆ తరువాత పెద్ద రచ్చ జరగడం అందరికి తెలిసింది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే ఆమె..తన వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకుంటారు. అలానే నెటినజ్ల నుంచి కూడా వివిధ అంశాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటుంటారు. ఈ క్రమంలోనే.. తాజాగా ఆమె ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. అయితే ఈ సారి వ్యక్తిగత అభిప్రాయాలకు సంబంధించి కాకుండా.. పరిపాలనకు సంబంధించి పెట్టారు. అదిరిపోయే ఐడియా ఇవ్వండి.. లక్ష గెలుచుకోండి.. అంటూ స్మితా సబర్వాల్ బంపర్ ఆఫర్ ప్రకటించారు.తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం పెంచే ఇన్నోవేషన్ ఐడియా ఇవ్వండి, లక్ష రూపాయలు గెలవండి అంటూ స్మితా సబర్వాల్ ట్వీట్ చేశారు.

ఎవరైనా తమ ఐడియాలను. .tgsfc 2024@gmail.com అనే మెయిల్ పంపాలని ఆమె కోరారు. ఈ నెల 30 వరకు తమ విభిన్నమైన ఆలోచనలు పంపాలని తెలిపారు. మంచి ఐడియాలకు రూ. లక్ష వరకు నగదు బహుమతి అందజేస్తామన్నారు. ప్రస్తుతం ఆమె చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి.. రాష్ట్ర ఆదాయం పెంచేందుకు ఈ ఐఏఎస్ అధికారిణి తీసుకున్నఈ విభిన్నమై చర్యపై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# బూడిద గుమ్మడి దిష్టికే కాదు.. ఆరోగ్య పుష్టికీ బెస్టే!



అమరావతి : బూడిద గుమ్మడి తెలియని వారుండరు. సాధరానంగా వీటిని దిష్టి తీయడానికో.. వడియాలు పెట్టుకోవడానికో వినియోగిస్తుంటాం. కొందరు హల్వా, ఆగ్రా పేఠా%ొ% వంటి స్వీట్లూ కూడా చేస్తారు.చాలా మటుకు బూడిద గుమ్మడి కాయలను ఇంటికి దిష్టి తగలకుండా గుమ్మానికి కడుతుంటారు. నిజానికి బూడిదగుమ్మడి పాదు ఇంటి పెరట్లో ఉంటుంది. కానీ కాయల్ని వడియాలు పట్టుకోవడానికి తప్ప ఇంక దేనికీ వాడరు సరికదా, దానం ఇస్తే పుణ్యం వస్తుందనుకుంటారు. అయితే గుమ్మడిలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉంటాయనే సంగతి చాలా మందికి తెలియదు. ముఖ్యంగా బూడిద గుమ్మడిలోని గుణాలు మెదడు పనితీరుని పెంచుతాయి. లేతగా ఉన్నప్పుడు- బూడిద గుమ్మడికాయకి నూగులాంటి వెంట్రుకలు ఉంటాయి. ముదిరేకొద్దీ అవి పోయి బూడిదను పులుముకుంటుంది. అందువల్లనే దీనికి బూడిద గుమ్మడి అనే పేరు వచ్చింది.అన్ని సీజన్లలో దొరకడమేకాకుండా.. ధర కూడా చౌకగా ఉంటుంది. గుమ్మడికాయలో విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, పొటాషియం, జింక్ మొదలుకొని అనేక విధాలైన విటమిన్లు, పోషకాలు, మినరల్స్ ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అనేక వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడేందుకు శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అందుకే బూడిద గుమ్మడికాయలను రెగ్యులర్ డైట్‌లో చేర్చుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. పైగా ఇందులో తగినంత ఫైబర్, అధికంగా నీరు ఉంటాయి. ఇందులోని పోషకాలు పేగు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సమస్యలతో బాధపడేవారు బూడిద గుమ్మడి తింటే మంచి ఫలితం ఉంటుంది. ఆఫీస్ పనుల వల్ల అలసిపోయి ఇంటికి వచ్చినప్పుడు.. తక్షణ శక్తి కోసం గుమ్మడి కాయ జ్యూస్ తాగొచ్చు. ఇందులో విటమిన్ బి3 పుష్కలంగా ఉంటుంది. ఈ విటమిన్ శీఘ్ర శక్తిని అందిస్తుంది.అల్సర్ అంటే పొట్టలో ఏర్పడే పుండ్లు. కానీ గుమ్మడికాయను రెగ్యులర్ గా తినడం వల్ల ఈ సమస్య త్వరగా నయం అవుతుంది. కాబట్టి అల్సర్ బాధితులు తప్పనిసరిగా గుమ్మడికాయను ఆహారంలో చేర్చుకోవాలి. గుమ్మడికాయ శరీరాన్ని చల్లబరుస్తుంది. ఇందులో శరీరాన్ని చల్లగా ఉంచే గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఫలితంగా రాత్రిపూట నిద్ర బాగా పడుతుంది.

# భయపెడుతున్న మంకీఫాక్స్ - రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు



అమరావతి : కరోనా కాటు నుంచి బయటపడ్డామో లేదో... మరో వైరస్ దాపరించింది. మంకీఫాక్స్ రూపంలో... ముప్పు ముంచుకొస్తోంది. ప్రపంచం మొత్తాన్ని మరోసారి టెన్షన్ పెడుతోంది.మంకీఫాక్స్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రెండు రోజుల క్రితం హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. మన దేశంలో ఇప్పటి వరకు మంకీఫాక్స్ కేసులు నమోదు కాకపోవడం ఊరట కలిగించే అంశం. అయినా... అప్రమత్తంగా ఉండటం అవసరం. అందుకే... ముందస్తు చర్యలు చేపట్టాలని కేంద్రం సూచిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పి.కె.మిశ్రా అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. మంకీఫాక్స్ నివారణపై చర్చించారు. కొత్త వైరస్ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నిఘా పెంచాలని... వ్యాధి వ్యాప్తిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. వైరస్ నిర్ధారణ కోసం రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్లు పెంచాలన్నారు పి.కె.మిశ్రా. ప్రస్తుతం 32 ల్యాబ్లను టెస్టుల కోసం సిద్ధంగా ఉన్నాయి.. మరిన్ని ల్యాబ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు అన్ని చర్యలు చేపట్టాలని... తీసుకోవాల్సి జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున కార్యక్రమాలు రూపొందించాలన్నారు. వ్యాధి లక్షణాల ఎలా ఉంటాయనేది కూడా... ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

**ఇప్పటి వరకు నమోదైన మంకీఫాక్స్ కేసులు.. మరణాలు...**

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం... 2022 నుంచి ఇప్పటి వరకు 116 దేశాలలో మొత్తం 99,176 మంకీఫాక్స్ కేసులు నమోదయ్యాయి. 208 మంది ఈ వైరస్ కారణంగా మరణించారని ప్రధాని మోడీ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.కె. మిశ్రా చెప్పారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో మంకీపాక్స్ కేసులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. గత ఏడాదిదితో పోలిస్తే... ఈ ఏడాది కేసుల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ఈ ఏడాది... ఇప్పటి వరకు 15,600కిపైగా కేసులు నమోదవగా... 537 మంది మరణించినట్టు చెప్పారు.ప్రధాని మోడీ కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని చెప్పారు ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పి.కె.మిశ్రా. ఈ సమీక్షా సమావేశానికి నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర, ఆరోగ్య పరిశోధన కార్యదర్శి డాక్టర్ రాజీవ్ బహల్, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సభ్య కార్యదర్శి కృష్ణ ఎస్. వాట్స్, సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, హోంశాఖ కార్యదర్శి గోవింద్, ఇతర మంత్రిత్వశాఖల అధికారులు కూడా పాల్గొన్నారు. శనివారం (ఈనెల 17న) కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కూడా ఆరోగ్య అధికారులతో సమావేశం నిర్వహించారు. మంకీఫాక్స్ వ్యాప్తి, అడ్డుకునేందుకు దేశంలో ఉన్న ఏర్పాట్లపై సమీక్షించారు.

**మంకీఫాక్స్ లక్షణాలు.. నివారణ మార్గాలు...**

ఎంఫాక్స్.. దీన్నే మంకీఫాక్స్ అంటారు. ఇది వైరల్ ఇన్ఫెక్షన్.. అంటే అంటువ్యాధి. 1958లో కోతుల్లో ఈ వ్యాధి వ్యాపించిందని గుర్తించారు. జంతువులతో సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తులకు మంకీఫాక్స్ వైరస్ సోకినట్టు కనుగొన్నారు. ఈ వైరస్ సోకిన వారికి.. జ్వరం, ఒళ్లు నొప్పులు, అలసట ఉంటాయి. ముఖ్యంగా చర్మంపై దద్దుర్లులా గాయాలు ఏర్పడి... చీము పట్టి బాధిస్తాయి. మంకీఫాక్స్ బాధితులకు.. మశూచికి వాడే వ్యాక్సినే ఇస్తున్నారు. ఈ వ్యాక్సిన్ బాగా పనిచేస్తున్నట్టు వైద్య నిపుణులు చెప్తున్నారు. డెన్మార్క్కు చెందిన బవారియన్ నోర్డిక్ కంపెనీ మాత్రమే మంకీపాక్స్ నివారణకు వ్యాక్సిన్ తయారు చేస్తోంది. స్వలింగ సంపర్గం వ్లలే ఈ వ్యాధి.. వ్యాపిస్తుందని ఇప్పటి వరకు అనుకున్నారు. కానీ... వ్యాధిగ్రస్తులకు సన్నిహితంగా ఉన్న వారికి కూడా... మంకీఫాక్స్ అంటుకుంటుందని ఇటీవల గుర్తించారు. దీంతో... ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# అన్న క్యాంటీన్ లకు మాజీ ఎంపీ భారీ విరాళం



అమరావతి : ఏపీలో ఇటీవల అన్న క్యాంటీన్లు ఓపెన్ అయిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15వ తేదీన నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను గుడివాడ నియోజకవర్గంలో ప్రారంభించారు.దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ఎమ్మెల్యేలు అలాగే మంత్రులు కూడా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం%ొ% విరాళాలు ఇవ్వాలని చంద్రబాబు ప్రకటించారు.దీంతో చాలామంది వరుసగా విరాళాలు ఇస్తున్నారు. తాజాగా అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం మాజీ ఎంపీ లైలా గ్రూప్ చైర్మన్ గోకరాజు గంగరాజు విరాళం అందించడం జరిగింది. అన్న క్యాంటీన్లో కోసం దాదాపు కోటి రూపాయలు అప్పగించారు గోకరాజు గంగరాజు. అయితే ఈ విషయాన్ని స్వయంగా నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఆయన ఉదారమైన సహకారానికి ధన్యవాదాలు అంటూ పోస్ట్ పెట్టారు నారా లోకేష్.

# ఆ 60 వేల మంది పింఛన్లు పోయినట్టే.. ఏపీ ప్రభుత్వం షాక్!

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.ముఖ్యంగా పింఛన్ల మొత్తాన్ని పెంచి అందించింది. జూలై,ఆగస్టులో ఇంటింటా పింఛన్ల పంపిణీని విజయవంతంగా పూర్తి చేయగలిగింది.అయితే పెంచిన పింఛన్ మొత్తం ఐదేళ్లపాటు అందించాలంటే ప్రభుత్వంపై తప్పకుండా భారం పడడం ఖాయం. దీనికి తోడు బీసీలకు 50 సంవత్సరాలు దాటితే పింఛన్ అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.ఆ హామీ తప్పకుండా అమలు చేయాల్సి ఉంటుంది. అదే జరిగితే పింఛన్ల లబ్ధిదారులు భారీగా పెరిగే అవకాశం ఉంది. వైసిపి హయాంలో సామాజిక పింఛన్ మొత్తం మూడు వేల రూపాయలుగా ఉండేది. దివ్యాంగులకు 4000 పింఛన్ అందేది. తాము అధికారంలోకి వస్తే సామాజిక పింఛన్ మొత్తాన్ని 4 వేలకు పెంచుతానని చంద్రబాబు ప్రకటించారు. దివ్యాంగులకు 4000 నుంచి 6000 కు పెంచుతానని హామీ ఇచ్చారు. ఆ హామీని అమలు చేసి నిలబెట్టుకున్నారు. అయితే ఇలానే ముందుకు సాగితే మాత్రం పింఛన్ల రూపంలోనే ప్రభుత్వంపై భారం తప్పదు. అందుకే పెన్షన్ లబ్ధిదారుల్లో అనర్హుల గుర్తింపు పై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 67 లక్షల మంది వివిధ కేటగిరిలో పెన్షన్లు అందుకుంటున్నారు. ముఖ్యంగా ఫేక్ సర్టిఫికెట్లతో దివ్యాంగ పెన్షన్లు పొందుతున్నారన్నది ప్రధాన అభియోగం. ఇటువంటి వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సర్వే చేస్తోంది. నకిలీ ధృపత్రాలను గుర్తించే ప్రక్రియ ప్రారంభమైంది. ప్రస్తుతం



రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది దివ్యాంగులు పెన్షన్లు అందుకుంటున్నారు. ఇందులో 60 వేల మందికి పైగా ఫేక్ పత్రాలతో పింఛన్లు అందుకున్నారన్నది ప్రభుత్వానికి వచ్చిన ఫిర్యాదు. వీరందరికీ వచ్చే నెలలో పింఛన్లు అందించడం డౌటే.

### సెర్ప్ నివేదిక

ప్రభుత్వానికి ఇటీవల సెర్ప్ ఒక నివేదిక ఇచ్చింది. 60 వేల మంది తిరిగి నిర్ధారణ పరీక్షలు జరుపుకోవాలని తేల్చింది. గత రెండు నెలలుగా పింఛన్ల పంపిణీలో చాలామంది అనర్హులు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వం మారడంతో ఈ పింఛన్లపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు కూడా వచ్చాయి. అటువంటి వారికి నోటీసులు జారీ అవుతున్నాయి. వైకల్యం నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని సూచిస్తున్నారు. అటువంటి వారంతా తమ దివ్యాంగ నిర్ధారణ పరీక్ష చేసుకొని అర్హత సాధించాల్సి ఉంటుంది. లేకుంటే మాత్రం పింఛన్లలో కోత తప్పదు.

### ప్రభుత్వానికి ఫిర్యాదుల వెల్లువ

చాలామంది నకిలీ ధ్రువపత్రాలతో పెన్షన్లు పొందుతున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. అందుకే ఇప్పుడు సర్వే చేస్తున్నారు. అటు దివ్యాంగ సర్టిఫికెట్ల జారీలో కొంతమంది వైద్యులు చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. అదే సమయంలో కూటమి పార్టీల నేతలు సైతం పెద్ద ఎత్తున ఫోకస్ చేశారు. అనర్హుల జాబితాను రూపొందించి అధికారులతో పాటు తమ పార్టీ ప్రజాప్రతినిధులకు ఇస్తున్నారు. వాస్తవానికి గత నెలలోనే కొన్ని బోగస్ సర్టిఫికెట్లతో పింఛన్లు పొందుతున్న వారికి షాక్ ఇచ్చింది ప్రభుత్వం. ఈనెల సైతం దివ్యాంగ పింఛన్లలో భారీగా కోత ఉంటుందని సమాచారం.

### కొత్త పింఛన్ల కోసం ఎదురుచూపు

మరోవైపు కొత్త పింఛన్ల కోసం లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికలకు ముందు కొత్త పింఛన్లు అందించేందుకు వైసిపి ప్రభుత్వం ప్రయత్నించింది. కానీ ఇంతలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. మరోవైపు చంద్రబాబు సైతం 50 సంవత్సరాలు దాటిన బీసీలకు పింఛన్ అందిస్తానని హామీ ఇచ్చారు. దానికోసం చాలామంది ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే విశ్వసనీయ సమాచారం మేరకు అక్టోబర్ నుంచి కొత్త పింఛన్ల పంపిణీ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## వెహికల్ షెడ్ సిబ్బంది పనితీరు మార్చుకోవాలి: కమిషనర్



రాయల్ జర్నలిజం ( గుంటూరు ) ఆగస్టు 19 : స్థానిక కొండా వెంకటప్పయ్య కాలనీ వెహికల్ షెడ్ ను జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షెడ్లో ఉన్న వాహనాలు, మరమ్మతులకు గురైన వాటి వివరాలను ఏఈ, డీఈలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాహనాల నిర్వహణ పక్కాగా ఉండాలని, మరమ్మతులు వీలైనంత త్వరగా చేయాలని అధికారులకు ఆదేశించారు. వెహికల్ షెడ్ లో సిబ్బంది పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు.

## విలీన గ్రామాల్లో కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి



రాయల్ జర్నలిజం ( మంగళగిరి ) ఆగస్టు 19 : మంగళగిరి %-% తాడేపల్లి కార్పోరేషన్ లో విలీనమైన 21గ్రామాల మున్సిపల్ కార్మికులకు మార్చి నుండి పెండింగ్ ఉన్న బకాయిలను వెంటనే ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్పోరేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో కార్మికులతో కలిసి అడిషనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. అలానే కార్మికుల ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## సమాచార రంగంలో నూతన వరవడి కొనసాగించాలి: ఎమ్మెల్యే బూర్ల

రాయల్ జర్నలిజం ( గుంటూరు ) ఆగస్టు 19 : నేటి సామాజిక మాధ్యమాలు డిజిటల్ యుగంలో నూతన వరబడిగా మారుతున్న సమయంలో టీ ఎన్ బీ సి ఛానల్, పేపర్ ప్రారంభం కావడం సంతోషంగా ఉందని ప్రతిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు అన్నారు. గుంటూరు నగరంలో నూతన ఛానల్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో డిజిటల్ యుగానికి తగ్గట్టుగా రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక సమాచారాన్ని వేగవంతంగా అందించాలని ఎమ్మెల్యే గళ్ళమాధవి అన్నారు. కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## తప్పుడు ఎస్టీ కుల సర్టిఫికెట్లను రద్దు చేయాలి



రాయల్ జర్నలిజం ( పిడుగురాళ్ల ) ఆగస్టు 19 : తప్పుడు ఎస్టీ కుల సర్టిఫికెట్లను రద్దు చేయాలని, వాటితో ఉద్యోగం పొందిన వారిని చట్టపరంగా శిక్షించాలని ఎం సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పి అబ్రహం లింకన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం పిడుగురాళ్ల తాసిల్దార్ కార్యాలయము నందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామం బిసి డి. ముదిరాజుల కుల సర్టిఫికెట్లపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా మైనేని



రాయల్ జర్నలిజం ( కొల్లూరు ) ఆగస్టు 19 : మండల పరిధిలోని కిష్కిందపాలెం గ్రామానికి చెందిన కొక్కిలగడ్డ ప్రభాకరరావు పూరిల్లు ఇటీవల దగ్ధం అయిందని తెలుసుకునీ వారి కుటుంబానికి సోమవారం టీడీపీ కొల్లూరు మండల అధ్యక్షుడు మైనేని మురళి కృష్ణ ఆర్థిక సహాయం అందించారు. వారికి ఏ ఇబ్బంది వచ్చినా టిడిపి ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ, కొల్లూరు మండల, కిష్కిందపాలెం టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గుణదల ఇయస్ఐ హాస్పిటల్‌ను 300 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం

- *10 లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తాం*
- *రాష్ట్రంలోని ఇయస్ఐ హాస్పటల్స్‌కు పూర్వ వైభవం తీసుకొస్తా*
- *ఈ విషయమై విజిలెన్స్ విచారణ జరిపిస్తాం*
- *వచ్చే ఐదు సంవత్సరాల్లో ఇయస్ఐ మెంబర్ షిప్ 25 లక్షలకు పెంచుతాం*
- *రాష్ట్ర కార్మిక కర్మగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్*

రాయల్ జర్నలిజం ( విజయవాడ ) ఆగస్టు 19 : గుణదల ఇయస్ఐ ఆసుపత్రిని 300 పడకుల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించుటకు ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర కార్మిక కర్మాగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖా మంత్రి వాసం శెట్టి సుభాష్ అన్నారు. గుణదలలోని ఇయస్ఐ ఆసుపత్రి నూతన ప్రాంగణాన్ని సోమవారం మంత్రి వాసం శెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1968లో ప్రారంభించి లక్షలాది కార్మిక కుటుంబాలకు వైద్య సేవలందిస్తూ ప్రస్తుతం 110 పడకలున్న ఈ ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని ఇయస్ఐ ఆసుపత్రిలన్నింటిని దశలవారిగా అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇందు నిమిత్తం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. కార్మిక కుటుంబాలకు సత్వర వైద్య సేవలందే విధంగా ఇయస్ఐ ఆసుపత్రిలోని అన్ని రోగాలకు వైద్యం అందే విధంగా ఇయస్ఐ ఆసుపత్రులన్నిటిని అభివృద్ధి చేస్తామన్నారు. గత 5 ఏళ్ళగా ఇయస్ఐ హాస్పటల్స్‌ను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సరైన పరికరాలు లేకుండా ఉద్యోగ కాళీలను భర్తీ చేయికుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. వైఎస్ఆర్ భీమా పేరుతో సొంత ఇన్యూరెన్స్ కంపెనీ ఏర్పాటు చేసి అవకతవకలకు పాల్పడిరదని వీటిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించమన్నారు. కేంద్రం నుండి వచ్చిన నిధులన్నింటి గత ప్రభుత్వం పక్కదారికి మళ్ళించిందని కార్మిక శాఖను బ్రస్టు పట్టించిందని మంత్రి అన్నారు. 10 మంది కార్మికులున్న ప్రతి సంస్థను ఇయస్ఐ పరిధిలోకి తెస్తామని ఇయస్ఐ మెంబర్ షిప్ పెంచుతామని వచ్చే 5 సంవత్సరాల్లో 25 లక్షల మెంబర్ షిప్ పెంచే లక్ష్యంలో పనిచేస్తున్నామని మంత్రి వాసం శెట్టి సుభాష్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ వ్యవసాయం తరువాత ప్రాధాన్యతగల కార్మిక రంగాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమానికి నిధులు కేటాయిస్తాయి అని అన్నారు. గుణదల ఇయస్ఐ ఆసుపత్రిని కార్మిక కుటుంబానికి ఆరోగ్య భరోసా అందించే విధంగా తీర్చిదిద్దుతామని శాసనసభ్యులు



గద్దె రామ్మోహన్‌రావు అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక కర్మగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి యంయం నాయక్, యంఎల్‌సి పి. అశోక్ బాబుకార్మిక రాజ్య భీమా వైద్య సేవల డ్కెరెక్టర్ వి. ఆంజనేయులు, ఇయస్ఐసి ప్రాంతీయ సంచాలకులు ఎ. వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అత్యంత సుందరంగా మంగంపేట అర్ అర్–5 లేఅవుట్

## ఆర్ ఆర్ -5 లే అవుట్ లో అన్ని మౌలిక వసతులు: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం ( ఓబులువారిపల్లి ) ఆగస్టు 19 : మంగంపేట ముంపు బాధితులకు కేటాయించిన అర్ అర్-5 లేఅవుట్ అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.సోమవారం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట గ్రామ పంచాయతీ కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ ముంపు బాధితులకు కేటాయించిన ఆర్ ఆర్-5, లే అవుట్ ను రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి క్షేత్రస్థాయిలో విజిట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. మంగపేట ముంపు బాధితులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. మంగంపేట గ్రామ పంచాయతీ కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ గ్రామాలలో గ్రామస్తుల కోరిక మేరకు లేఅవుట్లో



అన్ని మౌలిక వసతులు కల్పించి సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ లేఅవుట్ నందు సిసి రోడ్డు, డ్రైనేజ్, అంగన్వాడి స్కూల్ బిల్డింగ్, ప్లే గ్రౌండ్, పార్క్ తదితర మౌలిక వసతులన్నీ లేఅవుట్ లో కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం రోడ్డు కరెంటు సప్లై పూర్తి చేయడం జరిగిందన్నారు. కాపువల్లి, అరుందతివాడ మరియు హరిజనవాడ గ్రామాలను ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి సురక్షితమైన ప్రాంతాలకు తరలించడం జరుగుతోందన్నారు. పై మూడు గ్రామాలకు సంబంధించి దాదాపు 570 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని తహసిల్దార్ కు సూచించారు. లే అవుట్ కు నాలుగుమూలల స్టోన్స్ జాగ్రత్తగా వేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ లే అవుట్ కు సంబంధించి వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ నైదియ, తహసీల్దార్ పీర్ మున్నీ, సర్వేయర్ లు, ఏపీ ఎస్పీడీసీఎల్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం:ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు



రాయల్ జర్నలిజం ( ఒంగోలు ) ఆగస్టు 19 : జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మీడియా కెమెరామెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు కు అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన రక్తదానం చేస్తున్న యువకులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు వల్ల తమ వృత్తిని కాపాడు కోవడంలో వారు పడుతున్న కృషి వెల కట్టలేనిదని అన్నారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను అందించడంతో పాటు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, బిజెపి నగర పార్టీ అధ్యక్షులు యెగయ్య యాదవ్, సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, ఎంసీఏ మాజీ అధ్యక్షులు ఇఫ్తికర్ బాషా, ప్రధాన కార్యదర్శి అచ్చాకల రాజశేఖర్, కోశాధికారి ప్రతాప్ రెడ్డి, ఏపీ ఈ జె యు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, హరి, లక్ష్మణ్, అజయ్, కిరణ్, వేస్పా, ఉబ్బా అశోక్, బాబీ,మారుతీ,బాబు, ఆచారి తో పాటు పలువురు జర్నలిస్టులు, క్విస్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ను మీడియా కెమెరామన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## డయేరియాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



రాయల్ జర్నలిజం ( పొన్నూరు ) ఆగస్టు 19 : వెల్లలూరు గ్రామం జడ్పీ పాఠశాలలో సోమవారం డయేరియాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. జల్ జీవన్ మిషన్ డిపిఎంయు జిల్లా కోఆర్డినేటర్ పి తేజ్ సంగీత్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశు భ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని డయేరియా వ్యాధి లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. హెచ్ఎం రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు.

# Rajiv Gandhi Airport Name Maarustham

In a strange and unusual announcement, BRS working president KTR stated that the name of the Rajiv Gandhi Airport in Hyderabad would be changed immediately after BRS came back to power.KTR announced that the Rajiv Gandhi Airport will be renamed either PV Narasimha Rao Airport or Ravishankar Airport once the BRS is back in power.Despite being in power for 10 years in Telangana, the BRS hadn't changed the name of the Rajiv Gandhi airport but KTR has now made it clear that the renaming will happen once BRS is back in its third tenure.This is being seen as a retort to the Congress government setting up the Rajiv Gandhi statue in front of the secretariat which was initially designated to have the Telugu Talli statue by the then BRS government.KTR also added that the Rajiv Gandhi statue will also be moved out from this place and the Telugu Talli statue will be brought back here.Renaming the prestigious and world-class Rajiv Gandhi airport is a huge deal and KTR has now made a big announcement in this regard. What actually instigated KTR towards this? For that to happen, when will BRS come back to power

## Bagan captain leads unprecedented protest march against doctor's alleged rape and murder in Kolkata

Kolkata, Keeping their bitter rivalry aside, and braving relentless downpour, thousand of fans of Kolkata's 'Big Three' football clubs -- Mohun Bagan, East Bengal and Mohammedan Sporting -- came together to protest against the alleged rape and murder of a doctor at RG Kar Medical College and Hospital, here on Sunday.Unprecedented scenes were witnessed outside the Saltlake Stadium as India defender and Mohun Bagan captain Subhasish Bose, accompanied by his wife Kasturi Chetri, and All India Football Federation president Kalyan Chaubey joined the protest march, "demanding justice" for the RG Kar victim."I've come here as a commoner. Justice is needed to ensure that this incident is never repeated. The culprits should receive proper punishment. We will continue our protests until justice is served," said Bose while his wife was seen showing a placard with 'We want justice. Justice for RG Kar'."For the first time, fans of Mohun Bagan, East Bengal, and Mohammedan Sporting have come together to fight for justice. I am grateful to everyone. This fight is not just for Bengal, but for the entire country."Bose continued: "Together, we will fight so that no one dares to commit such a heinous act again. I'm a footballer, and the ground means everything to me. But if our mothers and sisters don't feel safe in our state or country, there is nothing more important than addressing that."We all have to come together and fight for their safety. We must protect them and show them respect. I'm here as a common person, without any political affiliation."Asked about his feeling on the cancellation of Durand Cup derby match against East Bengal earlier scheduled to be played on Sunday, he said: "No one would have been happier than me if the match had taken place. I always want to play in as many derbies as I can. But this was the government's decision, and they felt it was necessary."However, the bigger cause is justice for RG Kar, and I will always stand for that," he said.The fans started assembling around 4pm in front of the VIP Gate of the Saltlake Staidum where the Durand Cup derby match between Mohun Bagan and East Bengal was scheduled but only to be called off by the administration, fearing security concernsBut the fans kept their date with the 'derby' and were also joined by the supporters of the city's other century-old club -- Mohammedan Sporting.Never before in the history of Kolkata Maidan, the fans of the three rival clubs were seen together fighting for a common cause as they were also seen held up and put inside a lock-up van by the police.An East Bengal supporter with the red and gold was seen sitting on the shoulders of a Mohun Bagan fan, passionately clapping and shouting slogans, something that aptly summed up the mood.AIFF chief and former India goalkeeper Chaubey, who is also a BJP politician, strongly condemned the Trinamool Congress-led state administration."It feels some kind of a riot is going on here. It's very shameful and it's a complete failure of law and order in West Bengal that a football match could not happen here," Chaubey said."If half of the police force that is deployed to arrest the fans and stop the protest was there at the stadium, the match would have happened peacefully. "Why should our teams go out to other places -- Jamshedpur, Shillong -- to play football? This is the mecca of Indian football, and football should happen here."Football is beyond politics, religion or any colour. The match should not have been cancelled. If the fans are arrested, it's a shame for the state's law and order," he added.Chaubey was also seen standing with the supporters and pleaded in front of the police van not to arrest any fan, who were later seen to be released.The quarterfinal fixtures of the 133rd Durand Cup was announced on Sunday with the city hosting Bengaluru FC versus Kerala Blasters match of the tournament.East Bengal will play their quarterfinal match in Shillong, while holders Mohun Bagan will play Punjab FC in Jamshedpur.

## Bangladesh Hindu population drops to 9% from 27% due to forced conversions: Amit Shah

Union Home Minister Amit Shah said on Sunday in Ahmedabad that the Hindu population in Bangladesh has drastically fallen from 27% at the time of Partition to just 9% today, due to forced conversions and displacement.He questioned where the remaining Hindus had gone, suggesting they had either been forced to convert to other religions or had fled to India. Shah said that these people have the right to practice their religion freely and added it is important to take action if they cannot live with dignity in their own country. He assured that the Narendra Modi gov-



ernment would ensure justice.The event marked the granting of citizenship certificates to 188 Hindu refugees who had come from Pakistan before Dec 31, 2014.Shah accused past Congress-led governments of delaying citizenship for refugees due to appeasement politics."Those who sought refuge in India were denied citizenship from 1947 to 2014," Shah was quoted in a TOI report. "They (refugees) were not just tortured in neighbouring countries for being Hindu, Jain, Buddhist and Sikh, but also in our country as lakhs and crores of people longed for justice for three generations," he further added.He noted that, historically, illegal intruders had been granted citizenship, while individuals who adhered to the legal process and applied for citizenship were denied.

## 'Balasaheb never wanted Raj Thackeray to..': Eknath Shinde's big claim on Shiv Sena founder

Maharashtra chief minister Eknath Shinde on Sunday claimed that Shiv Sena founder Bal Thackeray never wanted his nephew Raj Thackeray to leave the party.Praising the Maharashtra Navnirman Sena (MNS) chief, Shinde told ANI,"Sometimes I say, in my speech, when Uddhav ji said that 'Laadli bhen' has come, when will Laadla bhai come? He will come. So I brought Ladla bhai too for youth training. But I say to him that when Raj Thackeray ji was with him, what was the reason for him to leave Raj Thackeray ji?""Raj Thackeray ji used to work with Balasaheb. Raj Thackeray used to attend all the meetings of the 1995 elections. He was next to him. Lekin jb Raj Thackeray ko responsibility daine ki baari aai toh Uddhav ji ki mansha jagrukt hogai," he added.Shinde claimed that Raj Thackeray was more willing to strengthen the Shiv Sena even after being removed from the party."Just like he had just become the Chief Minister and put Raj Thackeray aside. Unke mukh se bulvaya and prastav laya ki Uddhavji's Karyadhyaksha banaya aur unko hatta diya. Even after removing him, Raj Thackeray used to say, I will take the responsibility of the weak Shiv Sena but... And that is why, Raj Thackeray left. BabaSaheb Thackeray ki icchha nhi thi ki Raj Thackeray jaye (Bala sahab Thackeray never wanted that Raj Thackeray to leave them)," the chief minister added.In 2006, Raj Thackeray left the undivided Shiv Sena following differences with Uddhav Thackeray, the son of Bal Thackeray, and formed the MNS.Raj Thackeray's 'unconditional support' to Mahayuti allianceAhead of the Lok Sabha elections this year, the MNS chief had announced 'uncondi-



tional support' to the BJP-Shiv Sena-NCP 'Mahayuti' alliance. When asked why Raj Thackeray is not part of the coalition, the chief minister said,"In the previous Lok Sabha, he came to our stage. If we are not fighting together then he is not against us either. There is still time. I mean, he (Raj Thackeray) deserved it at that time. They were the ones who were working."

## Sudha Murty trolled for post on Raksha Bandhan

Rajya Sabha member Sudha Murty faced flak on the social media platform X after she posted a video in which she linked the origin of Rakshabandhan to Mughal emperor Humayun."Raksha Bandhan has a rich history. When Rani Karnavati was in danger, she sent a thread to King Humayun as a symbol of siblinghood, asking for his help. This is where the tradition of the thread began, and it continues to this day," Murty posted.However, her post invited sharp reactions from netizens. Calling her claims "fake", one user said, "stop creating JNU inspired fake history" while another called it "absolute rubbish".Meanwhile, another netizen advised the Rajya Sabha member to read more."At this moment I know u know nothing about Indian festivals and culture if u believe in this nonsense story. I'm sorry to have recommended ur books for



kids. They don't need to learn this manufactured story. Please read about Draupadi's Raksha Sutra for Srikrishna and the significance of Shravan Poornima," stated another X user.

**The origin of Murthy's claim**

Rakshabandhan, which celebrates the bond between a brother and sister, has many myths surrounding it. The festival is observed on the full-moon day or Purnima in the Hindu calendar month of Shravan. On this day, sisters tie a thread, or the rakhi, on the wrist of their brothers. This depicts the unconditional faith the sister has in her brother. She also prays for his long life.One of the popular myths involves Karnavati and Humayun. Rani Karnavati was regent of Mewar after the death of her husband Rana Sanga. When Bahadur Shah attacked Mewar, Karnavati wrote to Emperor Humayun for help and sent a rakhi seeking protection. However, the emperor didn't manage to reach on time but eventually restored the kingdom to Karnavati's son Vikramjit.According to Satish Chandra's Medieval India, a 17th century Rajasthani book states that Humayun received a bracelet from Rani Karnavati. As for the rakhi story, Chandra told DailyO, "Since none of the contemporary sources mention this, little credit can be given to this story…"

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# అందులోనే కిక్ ఉంటుందన్న ఎనర్జిటిక్ స్టార్..!

ఎనర్జిటిక్ స్టార్ ఉస్తాద్ రామ్ ట్యాగ్ కి పర్ఫెక్ట్ అనిపించే ఎనర్జీతో తన పెర్ఫార్మెన్స్ తో మెప్పిస్తాడు. రీసెంట్ గా డబుల్ ఇస్మార్ట్ సినిమాతో మరోసారి సినిమా మీద తనకున్న డెడికేషన్ ఏంటన్నది చూపించాడు. సినిమా రిజల్ట్ పక్కన పెడితే రామ్ ఎనర్జీని అతని ఫ్యాన్స్ ఫుల్ గా ఎంజాయ్ చేశారు. ఐతే కెరీర్ లో సక్సెస్ వస్తేనే గ్రాఫ్ పెరుగుతుంది. ఐతే ఫ్లాపులు వచ్చినా కూడా రామ్ తన ఎనర్జీని ఏమాత్రం తగ్గించుకోకుండా సినిమాలు చేస్తున్నాడు. డబుల్ ఇస్మార్ట్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రామ్ తన పర్సనల్ విషయాల గురించి ప్రేక్షకులతో పంచుకున్నారు.మామూలుగా అయితే అందరు ఫ్రెండ్స్ తో ఉండటానికి ఇష్టపడతారు. కానీ రామ్ కి చాలా తక్కువమంది ఫ్రెండ్స్ ఉన్నారట. అంతేకాదు వాళ్లతో సడెన్ గా 6 నెలలు మాట్లాడడట. ఏదో విషయం మీద అలా 6 నెలలు మాట్లాడకుండా ఉండి. మళ్లీ తర్వాత ఎక్కడ ఆగామో అక్కడ నుంచి కొనసాగిస్తామని అని చెప్పుకొచ్చాడు రామ్. అంతేకాదు తన ఫ్రెండ్స్ అంతా ఫారిన్ లో ఉన్నారని వాళ్లతో మాట్లాడాలనిపిస్తే ఫోన్ చేస్తే కలవాలనిపిస్తే చెప్పకుండానే వెళ్తానని అన్నారు రామ్.ఎయిర్ పోర్ట్ కి వెళ్తూ కూడా టికెట్ బుక్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఒకటి రెండు సార్లు లగేజ్ తీసుకోకుండా కూడా ఫ్లైట్ ఎక్కేశానని చెప్పారు రామ్. నచ్చింది చేయడం నచ్చినట్టు ఉండటం అనేది చాలా తక్కువ మందికి సాధ్యపడుతుంది. అలాంటి వారిలో రాం కూడా ఒకరని చెప్పొచ్చు. నచ్చింది చేయడంలోనే అసలు కిక్ ఉంటుందని రామ్ తన మాటల్లో చెప్పుకొచ్చారు.ఇక రామ్ సినిమాల విషయానికి వస్తే ది వారియర్, స్కంద సినిమాల ఫ్లాప్ తర్వాత డబుల్ ఇస్మార్ట్ తో హిట్ కొడతాడని ఊహించగా సినిమా మాత్రం ఆశించిన స్థాయిలో వర్క్ అవుట్ కాలేదు. ఐతే రామ్ ఎనర్జీ మాత్రం అతని ఫ్యాన్స్ ని ఖుషి చేసింది. రామ్ నెక్స్ట్ సినిమా హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉంటుందని టాక్. మిస్టర్ బచ్చన్ సినిమాను డైరెక్ట్ చేసిన హరీష్ శంకర్ నెక్స్ట్ రామ్ తో మరో పవర్ ఫుల్ మాస్ ఎంటర్టైనర్ తో వస్తారని తెలుస్తుంది. ఈ కాంబోపై రామ్ ఫ్యాన్స్ కూడా సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.

# నిత్యామీనన్‌కి జాతీయ అవార్డుపై వ్యతిరేకత!




ఇటీవల ప్రకటించిన 70వ జాతీయ అవార్డు వేడుకల్లో నిత్యామీనన్ కి ఉత్తమ నటి అవార్డు వరించిన సంగతి తెలిసిందే. తమిళ చిత్రం తిరుచిత్రంబళంలోని నిత్యామీనన్ నటనకుగానూ అవార్డు అందుకుంటున్నారు. అయితే ఈ సినిమాలో నిత్యామీనన్ నటనకు అవార్డు రావడం పట్ల కొంత వ్యతిరేకత వ్యక్తమైన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చాలా మంది తమిళ ప్రేక్షకులు ఆమెకి ఉత్తమ నటి అవార్డు ఏంటి? అని విమర్శిస్తున్నారు. తాజాగా ఈ విమర్శలపై నిత్యామీనన్ స్పందించింది.జాతీయ అవార్డు గెలుచుకునేంత స్థాయి ఈ సినిమా లేదని కొందరు చర్చలు జరుపుతున్నారు. ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలుండవు. రొమాంటిక్ కామెడీ డ్రామాకు జాతీయ అవార్డు అవసరమా అని విమర్శిస్తున్నారు. యాక్షన్ సినిమా కథలు ఎవరైనా రాయగలరు. కానీ కామెడీ కథల్ని రాయడం అంత సులభం కాదు. ఇలాంటి చిత్రాలకు కూడా అవార్డులు వస్తాయని శోభన పాత్ర నిరూపించింది.ఈ చిత్రంలో మిగతా పాత్రలు నేను చేయగలనా? అనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఇందులో ఏ పాత్ర ఇచ్చినా నేను నటించగలను. నాకు సంతోషం కలిగించే ప్రాతలు చేసినప్పుడే తృప్తిగా అనిపిస్తుంది. జానర్, కథని దృష్టిలో పెట్టుకోకుండా కేవలం శోభన పాత్రనే దృష్టిలో పెట్టుకుని జ్యూరీ అవార్డు ఇచ్చింది.నేను ఇంట్లో.. నా మిత్రులతో కలిసి రాబోయే ప్రాజెక్టు గురించి చర్చిస్తున్నా. అదే సమయంలో ధనుష్ ఫోన్ చేసి 'అభినందనలు.. నీకు జాతీయ అవార్డు వచ్చింది. నేను మొదట నమ్మలేదు. ఆయన నాతో జోక్ చేస్తున్నారని అనుకున్నా. కానీ నిజమని తెలిసాక నమ్మలేకపోయాను. అవార్డు ప్రకటించిన తర్వాత నాఫోన్ గ్యాప్ లేకుండా మోగింది. అందులో ప్రతీ రింగ్ నాకెంతో ప్రత్యేకమైనదే అని అంది.

# మరో పైసా వసూల్ కాంబోనా..?



ఒకప్పుడు తన సినిమాలతో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన డైరెక్టర్ పూరీ జగన్నాథ్. హీరోలను స్టార్స్ గా తీర్చిదిద్దిన చరిత్ర ఆయనది. అయితే ఇప్పుడు ఆ పూరీ కనిపించట్లేదు. ఆయన సినిమాలు అంచనాలను అందుకోలేకపోతున్నాయి. పూరీ జగన్నాథ్ ఫాం లోకి రావాలని ప్రతి సినీ ప్రేమికుడు అనుకుంటున్నాడు. రీసెంట్ గా డబుల్ ఇస్మార్ట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పూరీ మళ్లీ నిరాశ పరిచాడు. పూరీ మార్క్ టేకింగ్ ఉన్నా ఎందుకో సినిమాను ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది.ఐతే లైగర్ తర్వాత పూరీ కి ఎవరు ఛాన్స్ ఇస్తారా అనుకుంటే రామ్ డబుల్ ఇస్మార్ట్ ఛాన్స్ ఇచ్చాడు. ఐతే ఇస్మార్ట్ శంకర్ రిజల్ట్ రిపీట్ అవుతుంది అనుకుంటే అది కాస్త రివర్స్ అయ్యింది. ఐతే డబుల్ ఇస్మార్ట్ తర్వాత పూరీకి ఎవరు ఛాన్స్ ఇస్తారన్నది డిస్కషన్ మొదలైంది. ఫ్లాపుల్లో ఉన్న పూరీని డైరెక్ట్ చేయాలంటే ఈ టైం లో రిస్క్ అన్నట్టే అని హీరోలు ఫీల్ అవుతున్నారు. అయితే ఒక హీరో మాత్రం పూరీతో చేసేందుకు రెడీ అంటున్నాడట.పూరీ తో ఆల్రెడీ పైసా వసూల్ సినిమా చేసిన బాలకృష్ణ మరో సినిమాకు ఓకే చెప్పాడని లేటెస్ట్ టాక్. కొంతమంది హీరోలు డైరెక్టర్స్ హిట్లు, ఫ్లాపులు లెక్కలోకి తీసుకోరు. కేవలం వారి డైరెక్షన్ టాలెంట్ మాత్రమే చూస్తారు. పూరీ ఫ్లాపుల్లో ఉన్నప్పుడే పైసా వసూల్ ఛాన్స్ ఇచ్చాడు బాలయ్య. ఐతే పూరీ కి మళ్లీ మరో ఛాన్స్ ఇస్తున్నాడట. ఈ మధ్యనే బాలకృష్ణని కలిసి ఒక పవర్ ఫుల్ స్టోరీ వినిపించాడట పూరీ. స్టోరీ నచ్చడంతో చేసేద్దాం అని అన్నారట.బాలయ్య పూరీ అంటే మరో పైసా వసూల్ సినిమా వస్తున్నట్టే లెక్క. ఈమధ్య వరుస హిట్లతో దూసుకెళ్తున్న బాలయ్య బాబు ప్రస్తుతం కె ఎస్ బాబీ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఆ సినిమాను ఈ ఇయర్ ఎండింగ్ కల్లా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఐతే ఈ సినిమా పూర్తి కాగానే బాలయ్య బోయపాటితో అఖండ 2 ని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడు. పూరీ సినిమా ఓకే అయినా నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ దాకా వెయిట్ చేయాల్సిందే అని తెలుస్తుంది. ఐతే పూరీ అప్పటిదాకా వెయిట్ చేస్తాడా మరో హీరోతో సినిమా చేస్తాడా అన్నది చూడాలి.

# బ్రహ్మానందం అండ్ కో కడుపుబ్బా నవ్వించేలా!




తాత-మనవళ్లుగా తండ్రీకొడుకులు హాస్య బ్రహ్మ బ్రహ్మానందం-గౌతమ్ కలిసి %-%బ్రహ్మానందం%-% అనే సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. టైటిల్ లోనే ఆనందం కలిగిస్తున్నారు. సాధారణంగా బ్రహ్మానందాన్ని బయట చూస్తేనే జనాలు నవ్వుతారు. ఆయన ఫేస్ లో ఏముందో తెలియదు కానీ....సినిమాలో కనిపించినా..బయట కనిపించినా ప్రేక్షకులు నవ్వుతారని బ్రహ్మానందమే స్వయంగా ఓ సందర్భంలో రివీల్ చేసారు.ఇప్పుడు ఏకంగా ఆయన పేరు టైటిల్ తోనే సినిమా తెరకెక్కుతోంది. దీంతో ఈసినిమా కడుపుబ్బా నవ్వించే కామెడీ ఎంటర్ టైనర్ అని తేలిపోయింది. అందుకు తగ్గట్టే ఇప్పటికే రిలీజ్ అయిన బ్రహ్మానందం ఫస్ట్ లుక్ పోస్టర్ ఆద్యంతం ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. పోస్టర్ లో బ్రహ్మీ ఎంతో ట్రెడిషనల్ గా పంచెకట్టులో కనిపించారు. సంక్రాంతి అల్లుడులా జెరీ అంచు సిల్కు చొక్కా తొడుక్కుని షేడ్స్ ధరించి ఎంతో స్టైలిష్ గా కనిపించారు.తెల్ల పంచె గోల్డ్ చొక్కా అద్భుతంగా కుదిరాయి. దీంతో గ్లింప్స్ పై ఆసక్తి మొదలైంది. తాజాగా కొద్ది సేపటి క్రితమే గ్లింప్స్ రిలీజ్ చేసారు. సినిమాలో పాత్రలన్నీ ఆద్యంతం నవ్వించే రోల్స్ అని తెలుస్తోంది. వెన్నెల కిషోర్- గౌతమ్ పాత్రలు, సంభాషణలు నవ్వు పుట్టిస్తున్నాయి. గౌతమ్ చెబుతోన్న వడ్డీ లెక్కల డైలాగులన్నీ నవ్వులు పువ్వులే. ఫైనల్ గా బ్రహ్మానందం ఇంట్లోకి ఎంటర్ అవ్వడంతో అసలైన కామెడీ షురూ చేసినట్లు అయింది.ప్రస్తుతం ఈ వీడియో గ్లింప్స్ నెట్టింట వైరల్ గా మారింది. చాలా కాలం తర్వాత బ్రహ్మానందం తన పాత్ర చుట్టూ తిరిగే ఓ సినిమా చేయడం విశేషం. అలాగే గౌతమ్ కి మంచి కంబ్యాక్ మూవీ అవుతుందని అంతా ఆశిస్తున్నారు. ఆర్‌విఎస్ నిఖిల్ దర్శకత్వంలో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ కథానాయికలు. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

# రష్మిక... భలే చిక్కుల్లో పడిందే!



నేషనల్ క్రష్ పెద్ద చిక్కుల్లో పడింది. ఆమె నటిస్తున్న సినిమాలు రెండు ఒకే రోజు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఆ రెండు సినిమాల ప్రమోషన్ కార్యక్రమాలు మొదలుకుని పలు విషయాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఒకప్పుడు హీరోయిన్స్ సినిమాలు ఒకే రోజు రెండు మూడు రావడం జరిగింది. కానీ ఇప్పుడు హీరోలు ఎలాగైతే చాలా తక్కువ సినిమాలు చేస్తున్నారో అలాగే హీరోయిన్స్ కూడా అప్పుడప్పుడు సినిమాలు చేస్తూ ఉన్నారు. వరుసగా సినిమాలు చేయక పోవడం వల్ల ఏడాదికి రెండు మూడు సినిమాలు మాత్రమే వస్తున్నాయి.రష్మిక మాత్రం ఇతర హీరోయిన్స్ తో పోల్చితే చాలా స్పీడ్ గా సినిమాలు చేస్తోంది. గత ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్స్ దక్కించుకున్న విషయం తెల్సిందే. ఇప్పుడు రష్మిక మందన్న పుష్ప 2 తో పాటు పలు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ముఖ్యంగా ఈమె చేస్తున్న రెండు లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు హిందీ సినిమా ఛావా కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. పుష్ప 2 సినిమా ఇప్పటికే విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా షూటింగ్ ఆలస్యం అవ్వడంతో విడుదల వాయిదా వేశారు.పుష్ప 2 సినిమాను డిసెంబర్ లో విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. అల్లు అర్జున్ అభిమానులతో పాటు రష్మిక ఫ్యాన్స్ పుష్ప 2 సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డిసెంబర్ 6న పుష్ప 2 ను విడుదల చేయబోతున్నారు. అదే రోజు బాలీవుడ్ మూవీ ఛావా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు ప్రకటన వచ్చింది. ఒకే రోజు రష్మిక మందన్న నటించిన పుష్ప 2 మరియు ఛావా ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం అరుదైన విషయంగా ఆమె ఫ్యాన్స్ మాట్లాడుకుంటున్నారు.బాలీవుడ్ స్టార్ విక్కీ కౌశల్ హీరోగా నటించిన ఛావా సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. యానిమల్ సినిమా తర్వాత రష్మిక నటించిన హిందీ సినిమా ఇదే అవ్వడం తో అక్కడ మంచి అంచనాలు ఉన్నాయి. పైగా విక్కీ కౌశల్ ఈ మధ్య కాలంలో మినిమం గ్యారెంటీ హీరోగా వరుస సినిమాలు చేస్తున్నాడు. దాంతో ఛావ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. అయితే రెండు సినిమాలు ఒకేసారి విడుదల అవ్వడం అనేది రష్మిక కి కాస్త ప్రమోషన్ విషయంలో ఇబ్బందులు కలిగించే అవకాశాలు ఉన్నాయి, రెండు హిట్ అయితే రష్మిక ఫ్యాన్స్ కి డబుల్ ధమాకా ఖాయం.

# ధోనీ నాకు ఫ్రెండ్ కాదు.. పెద్దన్న కాదు.. అంతకుమించి: యువ క్రికెటర్



అంతర్జాతీయ క్రికెట్‌కు 2020లోనే వీడ్కోలు పలికాడు. కేవలం ఐపీఎల్‌లోనే అతడి ఆటను చూసే అవకాశం. అయినా, ఇప్పటికీ క్రేజ్ తగ్గని వ్యక్తుల్లో ముందుంటాడు.అంతేగా మరి.. భారత్‌కు మూడు ఐసీసీ ట్రోఫీలను అందించిన ఏకైక కెప్టెన్‌గా ఘనత సాధించడం మామూలు విషయం కాదు. కుర్రాళ్లకీ ఆదర్శంగా నిలిచే ఆ స్టార్ ఎవరనేది ఇప్పటికే అర్థమై ఉంటుంది. టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ యువ క్రికెటర్లకు ఆరాధ్యుడిగా ఉన్న ధోనీతో తన అనుబంధంపై ఖలీల్ అహ్మద్ ఓ ఇంటర్వ్యూలో స్పందించాడు. అతడు తనకు స్నేహితుడు కాదని వెల్లడించాడు. మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానల్‌లో ఖలీల్, ధోనీ కలిసి ఉన్న ఓ ఫొటోను చూపించాడు. పుష్పగుచ్ఛం ఇస్తున్నట్లు ఉన్న ఆ ఫొటో వెనుక స్టోరీ ఏంటో చెప్పమని ఖలీల్‌ను చోప్రా అడిగాడు."న్యూజిలాండ్‌లో ఆ ఫొటో తీసుకున్నాం. మ్యాచ్ ఆడే ప్రధాన మైదానం నుంచి ప్రాక్టీస్ చేసే ప్రాంతానికి వెళ్లాం. మహీభాయ్‌కు తన స్నేహితులు ఈ ఫ్లవర్స్ ఇచ్చారు. నేను కూడా ధోనీతో నడుస్తూ వెళ్లా. ఆ ఫ్లవర్లను నాకు ఇచ్చాడు. ధోనీ నాకు స్నేహితుడు కాదు. నాకు పెద్దన్న కూడా కాదు. అంతకుమించి గురువు" అని ఖలీల్ వ్యాఖ్యానించాడు. భారత జట్టులో ధోనీ ఉన్నప్పుడే (2018లో) ఖలీల్ అరంగేట్రం చేశాడు.

**జహీర్‌లా అవ్వాలని..**

"చిన్నప్పటినుంచి నేనొక గొప్ప బౌలర్ కావాలని అనుకుంటూ ఉండేవాడిని. జహీర్‌ఖాన్ బౌలింగ్‌ను చూస్తూ పెరిగా. అతడిలా ఉన్నత స్థానానికి చేరుకోవాలని కలలుగన్నా. భారత జట్టు తరపున అరంగేట్రం చేసినప్పుడు.. ఆసియా కప్ వంటి మినీ టోర్నీలో తొలి ఓవర్ వేసే అవకాశం ధోనీ భాయ్ వల్లే వచ్చింది. మొదటి ఓవర్ వేయాలని మహీ అడిగినప్పుడు.. ఏమాత్రం వెనకడుగు వేయకుండా వేగంగా స్పందించా. మళ్లీ అతడి మనసు మారిపోతుందేమోననే ఆందోళన కలిగింది. ఎందుకంటే, అత్యంత కీలకమైన బౌలర్‌తోనే సాధారణంగా తొలి ఓవర్‌ను వేయిస్తూ ఉంటారు" అని గుర్తు చేసుకున్నాడు.

# రోహిత్ వ్యూహాలు అర్థం కావు.. వరల్డ్ కప్ ఫైనలే నిదర్శనం: విక్రమ్ రాథోడ్



భారత కెప్టెన్ రోహిత్ శర్మ  మైదానంలో చాలా కామ్‌గా ఉన్నట్లు ఉంటాడు. కానీ, అతడు మెదడు మాత్రం చురుగ్గా ఉంటుందని టీమ్‌ఇండియా మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ వ్యాఖ్యానించాడు .అతడికంటూ సొంత వ్యూహాలు ఉంటాయని.. జట్టు విజయం కోసం వినియోగిస్తుంటాడని పేర్కొన్నాడు. కానీ, అవేవీ ఇతరులకు త్వరగా అర్థం కావని తెలిపాడు. రోహిత్ సారథ్యంలోనే భారత జట్టు టీ20 ప్రపంచ కప్‌ను  నెగ్గిన సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాపై ఏడు పరుగుల తేడాతో టీమ్‌ఇండియా విజయం సాధించింది. చివరి ఓవర్‌లో 16 పరుగులు అవసరమైనప్పుడు హార్దిక్ చేతికి రోహిత్ బంతినిచ్చాడు. అప్పటికే బుమ్రాతో ఓవర్లు పూర్తి చేయించాడు."వ్యూహాత్మకంగా రోహిత్ సారథ్యం అద్భుతం. టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో అతడి కెప్టెన్సీని మనం చూశాం. కీలక సమయంలో బుమ్రాను బౌలింగ్‌కు తీసుకొచ్చి ఓవర్లను పూర్తి చేయించాడు. అప్పుడు ఆ నిర్ణయం తీసుకోవడంపై చాలా మంది సందేహపడ్డారు. కానీ, అదే మనల్ని విజయం వైపు నడిపించింది. చివరి ఓవర్‌లో 16 పరుగులు వరకు ఉన్నాయంటే బుమ్రా బౌలింగే కారణం. మైదానంలో రోహిత్ వ్యూహాలు అప్పటికప్పుడు తీసుకుంటాడు. డగౌట్‌లో ఉన్న మా కోచింగ్ స్టాఫ్ ఆశ్చర్యపోతుంటాం. ఇప్పుడు ఏం చేస్తాడని మేం ఆలోచిస్తూ ఉంటాం. అంతా ముగిసిన తర్వాత కానీ.. ఓకే అతడు ఇలా చేశాడని మాకు అర్థమవుతుంది. బ్యాటర్‌గా రోహిత్ అత్యంత ప్రమాదకారి. గేమ్ ప్లాన్‌పై స్పష్టత ఉన్న ఆటగాడు. జట్టును ముందుండి నడిపిస్తాడు" అని విక్రమ్ తెలిపాడు.

**అవన్నీ మరిచిపోతాడేమో.. గేమ్‌ప్లాన్ మాత్రం..**

" రోహిత్ శర్మ టాస్‌కు వెళ్లినప్పుడు ఒక్కోసారి బ్యాటింగ్ లేదా బౌలింగ్ ఎంచుకోవడంలో తడబాటుకు గురవుతాడు. ఏం తీసుకోవాలనేది మరిచిపోతుంటాడు. బస్సుల్లోనూ తన ఫోన్లు, ఐపాడ్‌లు వదిలేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ, మైదానంలో తన గేమ్ ప్లాన్ ఎలా ఉంటుందనేది మాత్రం ఎప్పటికీ మరిచిపోడు. వ్యూహాలను తయారు చేసుకోవడంపై చాలా సమయం వెచ్చిస్తాడు. బౌలర్ల, బ్యాటర్ల సమావేశాల్లోనూ భాగమవుతాడు. వారు ఎలా ఆలోచిస్తున్నారనేది తెలుసుకుంటాడు. ఆటగాళ్లతో ఎక్కువ సమయం గడుపుతాడు" అని భారత మాజీ కోచ్ రాథోడ్ వెల్లడించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com